స్థాపితము: 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 75 : : హైదరాబాద్, గురువారం 23 - 3 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101369

దక్షిణాఫ్రికాపై ఒత్తిడి తేవాలి

లండన్, మార్చి 22

ప్రపంచంలోని అన్ని దేశాలు దక్షిణాఫ్రికాపై ఆర్థిక రాజకీయ ఆంక్షల విధించాలని ఘనాఅధ్యక్షులు క్వామి నక్రుమా కోరారు.

దక్షిణాఫ్రికా తన [illegible] విచక్షణ విధానాన్నే కొనసాగింప నిర్ణయించుకొని కామన్ వెల్తు[illegible] దొలగడానికే సిద్ధపడినదనికావున కామన్ వెల్తు సభ్యత్వ రాజ్యాలు ప్రపంచదేశాలన్నీ దక్షిణాఫ్రికాపై ఒత్తిడి తేవాల్సి ఉన్నదని నక్రుమా కోరాడు.

లండన్‌నుండి రాబత్‌కు బయలుదేరే ముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దక్షిణాఫ్రికాగూర్చి పైవిధంగా అన్నారు ఘనా అధ్యక్షులు.

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘ సభలు

హైదరాబాద్, మార్చి 22

ఈనెల 26,27 తేదీలలో రామ్‌కోట్‌లోని సరోజినిదేవిహాలులో ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ ఆఫీసర్ల సంఘ వార్షిక సభలు జరుగుతవి. వీనికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 26 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు. రెండవనాడు సాయంత్రం 5-30 గంటలకు ఈసభలలో ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎమ్.పి.పాయ్ ప్రసంగిస్తారు.

ఎన్.జి.ఓ.ల సమస్యలు ప్రభుత్వ కార్యాలయాలలో పనిసాగు విధానం రెడ్ టేపిజం మున్నగు అంశాలు యీ సభలందు చర్చకు రాగలవని భావించబడుతున్నది. (స్వ.వి)

శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ సమస్య

ప్రతి గ్రామానికీ మైలున్నర దూరంలో రోడ్డు

20 సంవత్సరాల మాస్టర్‌ప్లాన్ తయ్యారీ: అసెంబ్లీలో మంత్రి శ్రీ అల్లూరి ప్రకటన

హైదరాబాద్, మార్చి 22

1961-62 సివిల్ పనులకయి రు. 8,71,46,200, సివిల్ పనుల పెట్టుబడి కేటాయింపు క్రింద రు. 4,82,76,200 బడ్జెట్ డిమాండ్లను నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రవేశ పెట్టారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో స్థానికసంస్థల నిర్వహణనుండి దాదాపు 1049 మైళ్ళ రోడ్లను హస్తగతం చేసుకొనుటకు ప్రభుత్వం తలపెట్టినప్పటికి గత నాలుగు సంవత్సరాలలో 1076 మైళ్ళ రోడ్లు స్వాధీనం చేసుకోబడినాయని మంత్రి తెలిపారు. 1960-61లో 214 మైళ్ళ రోడ్లను ప్రభుత్వం వశం చేసుకోవాలనుకుంది. దానితోద్వితీయ ప్రణాళికలో ప్రభుత్వంవశంలోకివచ్చిన రోడ్లపొడవు 1291 మైళ్ళు అవుతుంది.

తృతీయ ప్రణాళికా కాలములో 1500 మైళ్ళ రోడ్లను ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకొనుటకు నిశ్చయించబడింది. ఇందు తృతీయప్రణాళిక మొదటిసంవత్సరము (1961-62) లోనే 498 మైళ్ళ రోడ్లు వశపరచుకోబడును.

రోడ్లఅప్‌గ్రేడ్

ద్వితీయ ప్రణాళికా కాలంలో రు. 347 లక్షల నూతన పథకాలను ప్రభుత్వం అంగీకరించింది. 1960-61 లో ప్రభుత్వము వశపరచుకున్న రోడ్లను అప్‌గ్రేడ్ చేయుటకు రు. 29.27 లక్షలు కూడ మంజూరు చేయుట జరిగింది. 1961 - 62 లో కూడ అప్‌గ్రేడ్ చేయుటకై రు. 8 లక్షలు కేటాయించ బడినవి.

ద్వితీయ ప్రణాళికలో దేశంలో పంచదార ఫ్యాక్టరీల స్థాపనవల్ల వాటి పరిసరాల రోడ్లను అభివృద్ధిచేయుఅవసర మేర్పడింది. ఫ్యాక్టరీల చుట్టుపట్టుల రోడ్లు కొన్ని ప్రభుత్వ యాజమాన్యంలో మరికొన్ని జిల్లా బోర్డుల (ప్రస్తుతంజిల్లాపరిషత్తులు, పంచాయత్ సమితులు) నిర్వహణలోను వుండినవి. ఈ రోడ్ల నిర్వహణ, అభివృద్ధి లక్ష్యముగ ప్రాంతాల్లో చాలిచాలనివైనందున ప్రభుత్వం 1959 - 60 నుండి మూడు సంవత్సరాలకు సాలీనా రు. 20 లక్షల గ్రాంటునివ్వ నిర్ణయించింది. 1961-62 బడ్జెట్ అంచనాలందు రు 31 లక్షలు (ప్రభుత్వ రోడ్లకు రు 7 లక్షలు 25 షష్టు రోడ్లకు రు. 24 లక్షలు) కేటాయించ బడినవి.

జాతీయ రహదార్లు

ద్వితీయ ప్రణాళికా కాలములో జాతీయ రహదార్ల అభివృద్ధికై తెలంగాణ ప్రాంతమునకు రు. 189.42 లక్షలు, ఆంధ్రప్రాంతమునకు రు. 421 లక్షలు యిచ్చుటకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. 1960-61 లో ఆంధ్ర ప్రాంతమునకు రు. 54.05 లక్షలు, తెలంగాణ ప్రాంతమునకు రు. 25.99 లక్షలు ప్రత్యేకించుట జరిగింది. 1961 - 62 లో ఆంధ్రకు రు. 78.83 లక్షలు, తెలంగాణకు రు. 26.02 లక్షలు కేటాయించబడినవి

"1961 - 62 నుండి 20 సంవత్సరాల మాస్టర్ ప్లాను ఒకటి రు. 5200 కోట్లతో రోడ్ల అభివృద్ధికై సిద్ధంచేయబడింది. ఇందు రాష్ట్రముల వాటాలు రు, 480 కోట్ల మేరకున్నవి. ప్రతి గ్రామమురోడ్డుకుఒకటిన్నరమైళ్ళకన్న దూరముండకుండునట్లుగా, మెయిన్ రోడ్డు దానికి 3 మైళ్ల మేరలో వుండునట్లు యీపథకం సిద్ధం చేయబడింది." అని మంత్రి తెలిపారు.

రంగాపూర్ వంతెన

గౌతమి నదిపై రెండు సంవత్సరాలలో సూపర్ స్ట్రక్చర్ పూర్తి చేయబడును, వసిష్ఠవంతెన 1961 - 62లో చేపట్టబడుతుందని, భద్రాచలం దగ్గర గోదావరి నదిపై నిర్మింప బడుచున్న వంతెన 1962 ఆగష్టులో పూర్తవుతుందని, రు. 36 29 లక్షల వ్యయముతో నిర్మింపబడుచున్న రంగాపూర్ వంతెన పని చురుకుగా సాగుచున్నదని, దీని నిర్మాణంవల్ల తెలంగాణ, రాయలసీమలకు నేరుగా రాకపోకల సౌకర్యము యేర్పడుతుందని శ్రీ అల్లూరి చెప్పారు.

సచివాలయ భవనానికై రు. 20 లక్షలు కేటాయింపు

1961-62 బడ్జెట్‌లో సచివాలయ భవన నిర్మాణమునకు రు. 20 లక్షలు ప్రత్యేకించబడినవి. ఈ భవనమునకై మొత్తం రు, 152 లక్షలు ఖర్చు కాగలదు. కార్యదర్శులకు, డిప్యూటి కార్యదర్శులకు నివాస గృహాలు నిర్మించుటకై 1961-62 లో మరో రు. 4 లక్షలు కేటాయించబడినవని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివరించారు.

డిమాండ్లపై చర్చ

సివిల్ పనుల డిమాండ్లపై చర్చను ప్రారంభిస్తూ మంజూరు చేయబడినపథకాలేన్నో పూర్తి చేయబడలేదని శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూ) ఆరోపించారు. వర్తమాన సంవత్సరములో గ్రామ ప్రాంతాలందలి రోడ్ల కేటాయింపును తగ్గించినందుకు ఆయన విమర్శించారు. రోడ్డు కార్మికుల యొక్క యు, గ్యాంగు హారి యొక్కయు, వేతనాలు పెంచాలని శ్రీ విశ్వేశ్వరరావు కోరారు.

శ్రీ జి. సత్యనారాయణ రాజు (కాం) గ్రామ ప్రాంతములందలి రోడ్ల నభివృద్ధి పరచాలని వాదించారు.

శ్రీ ఎస్. నారాయణప్ప (కాం) ఉపన్యసిస్తూబళ్ళారి-గుంతకల్ రోడ్డును సిమెంట్ చేయాలని కోరుతూ ఉరవకొండ - రాయదుర్గమురోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.

శ్రీ రాజమల్లు (కాం) మాట్లాడుచు రహదారుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లకు అంతర్ ప్రాంతీయ సీనియారిటీ లిస్టు ప్రకారము ప్రమోషన్‌లుఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల కన్నా యీవిషయంలో ఆంధ్ర ఉద్యోగుల యెడ పక్షపాతం కలిగియున్నందున తీవ్రంగా విమర్శించారు చెన్నూరు - మంచిర్యాల రోడ్డుపయి వంతెనలను బాగుచేయు పనిని చేపట్టాలని కూడ ఆయన కాంక్షించారు. తృతీయప్రణాళికలో గ్రామప్రాంతములందలి రోడ్లకై కనీసం రు. 300లక్షలు కేటాయించుటకుప్రణాళికాసంఘాన్ని వత్తిడి చేయాలని శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (కాం) అన్నారు. ప్రస్తుతం రు. 200 లక్షలుమాత్రమే కేటాయించబడినవి. వరంగల్‌లో పెద్దకు రోడ్లు చెడిపోయినవని, వాటి నిత్వరగా బాగుచేయాలని శకటాలపై విధింపబడు పన్ను కేవలంరోడ్లపైనే వినియోగించాలని శ్రీ ప్రసాద్ కోరారు.

పంచదార ఫ్యాక్టరీల పరిసరాలందలి రోడ్లను మంచి పరిస్థితిలో నుంచాలని, క్షేత్రములచుట్టుండు రోడ్ల నిర్వహణకు చెరకు సెస్సు నిధినుండి అధిక భాగం వినియోగింపబడాలని శ్రీ కె. వెంకట రత్నం (కాం) చెప్పారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు, శ్రీమతి శాంతాబాయి, తదితరులు చర్చలో పాల్గొన్నారు. రేపు చర్చ మళ్ళీ కొనసాగించ బడుతుంది.

బడ్జెట్ లోడబ్బు కేటాయించినంత మాత్రాన సరిపోదట

కేంద్ర ప్రభుత్వ ఆమోదంలభించలేదనిమహారాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి వ్యాఖ్యానం

బొంబాయి, మార్చి 22

కృష్ణా, గోదావరి నదీజలాలకు సంబంధించినంత వరకు కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు నూతనప్రాజెక్టులేవీ మంజూరు చేయ్యలేదని మహారాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి శంకర్ రావు చ్యవన్ ఈవేళ మహారాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రస్తుత బడ్జెటులో పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులకు డబ్బు కేటాయించడాన్ని ప్రస్తావించి డబ్బు కేటాయించినంత మాత్రాన ప్రణాళికల సంఘము ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆమోదించిందని అర్థం కాదని వివరించారు.

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా అంతర్ రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణాన్ని తలపెట్టినప్పుడు తత్సంబంధమైన రాష్ట్రాలతో సంప్రదించాల్సుంటుందని, అదీగాక వీటికి కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం అనుమతి పొందడం అవసరం అని ఆయన వివరించారు.

ఈ నదిజలాల వివాదంపై కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని, ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వానికి అన్యాయం జరుగుతుందనుకోవడం అర్థంలేని విషయమని శ్రీ శంకర్ రావు చ్యవన్ అన్నారు.

మహారాష్ట్ర నాయకులతో నేడే కేంద్ర మంత్రుల చర్చలు

గోదావరి, కృష్ణానదుల నీటి పంపకం సమస్యపై కేంద్ర నీటి పారుదల మంత్రి శ్రీ హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌ల మధ్య చివరి చర్చలు రేపు కొనసాగుతాయి.

శ్రీ ఇబ్రాహిమ్ వెంట కేంద్ర నీటిపారుదల డిప్యూటి మంత్రి శ్రీ జైసుఖలాల్ హాథీ కూడా రేపు మధ్యాహ్నం ఢిల్లీనుంచి వస్తారు.

చర్చలఅనంతరం, రేపు సాయంత్రమే ఉభయ కేంద్రమంత్రులు ఢిల్లీ వెళ్తారు. చర్చలలో సహకరించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి వెంట నీటిపారుదలమంత్రి, నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీ బార్వే వుంటారు. వీరంతా శ్రీ చ్యవన్ యింట్లోనే సమావేశమౌతారు:

చర్చల సందర్భంలో కేంద్రమంత్రి ఎట్టిప్రతిపాదనలు చేయగలరో తనకు తెలియదని శ్రీ చ్యవన్ పత్రికావిలేఖరులకు చెప్పారు.

ఆంధ్రప్రభుత్వపుఅనుకూలవైఖరి వల్ల ఈసమస్యా పరిష్కారానికి కొద్దిపాటి అవకాశమే వుందని, ఈవివాదంతో సన్నిహితులైన నిపుణులు అంటున్నారు.

ఒకవేళ సంతృప్తికరమైన పరిష్కారానికి అవకాశములేకపోతే, మహారాష్ట్రప్రభుత్వం అంతరరాష్ట్రీయ నీటివివాదాలచట్టంక్రింద కేంద్రం జోక్యాన్ని కోరుతుందని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వక్కాణించారు.

కేంద్రమంత్రి ఇబ్రాహిమ్ ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలతో ఇంతకు పూర్వమే చర్చించారు.

ప్రధాని శ్రీనెహ్రూతో యువరాజు సౌవన్నాఫౌమా సంభాషణలు

వివరాలను వెల్లడించ నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 22

లావోస్‌లో "యుద్ధాన్ని అంత మొందించడానికి" విదేశీ జోక్యాన్ని అరికట్టి లావోస్‌లో యుద్ధాన్ని అంత మొందించుటకు తాను 1958 జనీవా సమావేశ అధ్యక్షులగు బ్రిటన్, రష్యాలతోసంప్రదించగలనని లావోస్ మాజీ ప్రధాని సౌవన్నాఫౌమా నేడిక్కడన్నారు.

మార్చి 24న పారిస్ చేరినవెంటనే తాను వారిద్దరితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగలనని కూడా ఆయన అన్నారు.

సౌవన్నాఫౌమా నేడు శ్రీనెహ్రూతో కలుసుకొని గంటసేపు సంభాషించినా తద్వివరాలను వెల్లడించ ఆయన నిరాకరించారు. ఈ సంభాషణలు తనకెంతో "తృప్తి"ని కలిగించాయని మాత్రమే ఆయన తెలియజేశారు.

లావోస్ విషయమై మొదట అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని సమావేశ పరచాలని ఆతర్వాత మాత్రమే 14 రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

"భారతదేశం ఉద్దేశ్యంకూడా ఇదే" అధ్యక్షుడు లిద్దరి మధ్యా అంగీకారం కుదరడం మాత్రంతో అవసరం" అనికూడా ఆయన ఉద్ఘాటించారు.

ఆయన రాజధానిలో వున్న నాలుగు రోజులలో రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని, రక్షణమంత్రిని, కామన్వెల్తు కార్యదర్శిని. కొంతమంది విదేశీ రాయబారులను కూడ కలుసుకున్నారు.

చండీగఢ్‌లో కమ్యూనిస్టుల ప్రదర్శనలు

పోలీస్ చే లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం

చండిగఢ్, మార్చి 22

కమ్యూనిస్టులచే నిర్వహింపబడిన ఒక పెద్ద ఊరేగింపు ప్రదర్శకులు పంజాబ్ ప్రభుత్వ సచివాలయంలోనికి శాసనసభా భవన ఆవరణలోనికి బలవంతంగా ప్రవేశించుటకు నేటి మధ్యాహ్నము ప్రయత్నించగా పోలీస్‌లాఠీఛార్జి చేయుటేకాక బాష్పవాయువును కూడా ప్రయోగించి వారిని చెదరగొట్టుటకు యత్నించింది. ఒక కమ్యూనిస్టు ఎమ్. ఎల్. ఏ తో సహా పెక్కుమంది ప్రదర్శకులు నిర్బంధింపబడినారు.

పంజాబ్ ప్రభుత్వ పన్నుల విధానాన్ని వ్యతిరేకించుటకు ఈప్రదర్శన నిర్వహింపబడింది. దాదాపు 45 నిమిషాలపాటు సచివాలయాన్ని కల్లోలితము చేసిన ప్రదర్శకులు లాఠీఛార్జీతో కైరాన్ వ్యతిరేక నినాదాలు చేస్తూ పలాయనం చిత్తగించారు.

ప్రదర్శకులు సచివాయలలోకిప్రవేశించ యత్నించగా పోలీస్‌వారి నెదుర్కొన్నా లాభంలేకపోయింది. వేలమంది ప్రదర్శకులుఆతర్వాతకూడ సచివాలయం ముందే తిష్ట వేసుకూర్చున్నారు.

చివరకు అందరుశాసనసభ ముందు బహిరంగసభగా మారారు. ఆర్థిక మంత్రి ప్రదర్శకులదగ్గరకు వెళ్ళి ప్రదర్శనలమ మానవలసిందని కోరి, వారి నివేదికను తీసుకున్నారు. ఆతర్వాత కమ్యూనిస్టు నాయకులుసభలో ఉపన్యసించారు.

ఒక డిప్యూటి పోలీస్ సూపరింటెండెంటుతోసహా 15 గురు పోలీస్ వారికి స్వల్ప గాయాలు తగిలినవని, లాఠీఛార్జీ చేయబడలేదని, ప్రదర్శకులను కర్రలతో అడ్డగించుట మాత్రం జరిగిందని సబ్-డివిజనల్ అధికారి విలేఖరులకు తెలిపారు.

నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తులు కూడా వదలివేయబడినారని తర్వాత ఒక పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించారు.

ఆకాశవాణి నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

లోక్‌సభలో ప్రతిపక్షాల సూచన

కొత్తఢిల్లీ, మార్చి 22

వివిధ రాజకీయ పక్షాల ఉద్దేశ్యాలను ప్రకటించడంలో ఆకాశవాణి పార్టీయేతరసంస్థగా వ్యవహరించాలని ప్రతిపక్ష సభ్యులు పలువురు నేడులోక సభలో విజ్ఞప్తి చేశారు.

సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ పద్దులపై నేడు జరిగిన అసంపూర్తి చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఆకాశవాణి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ప్రచారం చేసి పెడ్తున్నదని వీరంతా విమర్శించారు. ఐనప్పటికి చాల మంది సభ్యులు ఆకాశవాణిసేవలను కొనియాడారు

ఈచర్చలలో చేయబడిన మరికొన్ని సూచనలు: గొలుసుకట్టువార్తాపత్రికల పెంపును అదుపులో పెట్టాలి. చిత్రాలను మరింత కట్టుదిట్టముగా సెన్సారు చెయ్యాలి. బాలలచిత్రాలనుప్రోత్సహించాలి. ఎక్కువ న్యూస్ ప్రింట్‌ను ప్రభుత్వప్రకటనలను ఇవ్వడంద్వారా ప్రాంతీయ భాషాపత్రికలకు ప్రభుత్వం సహాయపడాలి.

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు కేబినెట్ హోదా ఇవ్వాలని ఒక కాంగ్రెస్ సభ్యుడు సూచించారు.

ఎలిజబత్ రాక సందర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వంచే రు. 140 వేల ఖర్చు

బొంబాయి, మార్చి 22

ఎలిజబత్ రాణి బొంబాయిని దర్శించిన సందర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 1,38,276.48 ఖర్చు పెట్టిందని నేడు శాసన సభలో ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఈ మొత్తము ఖర్చు చేయబడిన వివరాలుకూడ సభలో తెలుప బడినవి.



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య 22 వ తేదీన నగరములో బహుమతి బాండ్ల అమ్మకం ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భముగా శ్రీ శ్యామ్‌లాల్ గుప్తారు. 15800 విలువ గల బహుమతి బాండ్లను కొన్నారు.

కటాంగాలోకి సమితి భారతసేనప్రవేశం

తమపై యుద్ధం ప్రకటించినట్లుగా భావించి అందుకు తలపడతామని షోంబే బెదిరింపు

ఎలిజబత్‌విల్లి, మార్చి 22

సమితి భారతసేన కటాంగాలో ప్రవేశించినచో అది మాపై యుద్ధంప్రకటించిందని భావించి మేము యుద్ధానికి తలపడతామని కటాంగా ప్రెసిడెంట్ షోంబే బెదిరించాడు.

కటాంగాప్రెసిడెంట్ ఎలిజబత్‌విల్లేలో మార్చి15న సమితి ప్రతినిధి శ్రీ జాన్జెస్ దుమాంచెట్‌తో జరిపిన చర్చల సందర్భంగా తీసుకోబడిన పార్టుమాండ్‌నోట్ లో షోంబే పైవిధంగా బెదిరించినట్లువుంది. ఈ వార్త స్థానికపత్రికలందు నిన్న కటాంగా ప్రభుత్వంచే అచ్చువేయబడింది.

ఇంతవరకే కొంతభాగం కాంగోకు చేరుకున్న భారతసేనసుగూర్చిమాట్లాడుచూ "మేము సమితితో మిక్కిలి స్నేహసంబంధాలను కలిగియున్నాం. మామధ్య సత్సంబంధాలను నిలుపుకొనుటకు మావరంగా చేయవలసిందంతా చేస్తాం. టానానారివ్‌లో మేమన్నట్లు సమితిచర్య సాధారణ రీతిలోకొనసాగాల్సిందే, మేమునమితి ద్వారా సాంకేతికసహాయంకూడ పొందగోరుచున్నాం. కాని యిది భారతసైన్యాన్ని అంపుటకు అదను కాదు. ఒకవేళ ఆసైన్యము వచ్చినటులైతే వారు మాపై యుద్ధం ప్రకటించారని భావించి అందుకు మేమూ తలపడతాము". అన్నాడు షోంబే.

గత రెండు మాసాల్లో 79 మంది రోమియోల అరెస్టు

హైదరాబాదు, మార్చి 22

గత రెండున్నర మాసాల్లోను మూడవ డివిజన్ పోలీసు అసిస్టెంటు కమిషనర్ నాయకత్వంలో స్త్రీలను వేధిస్తున్న 79 మంది వ్యక్తులను పోలీసులు నిర్బంధించారు. వీరందరు నగర పోలీసు చట్టం క్రింద శిక్షించ బడ్డారు. సట్టావ్యాపార నేరం క్రింద 114 అభియోగాలను ఇతర జూదాలకు సంబంధించిన 65 అభియోగాలను పోలీసులు నమోదు చేసుకున్నారు.

వ్యభిచార నేరం క్రింద 104 గురు స్త్రీలపైన అనుమతి లేకుండా మద్యాన్ని అమ్ముతున్న నేరం క్రింద 105 గురు వ్యక్తులపైన పోలీసులు కేసు పెట్టారు.

517 మందికి పైగా రౌడీలపైన గూడా పోలీసు తగు చర్యలు తీసుకున్నారు.

పేరుమోసిన దొంగ అరెస్టు

హైదరాబాద్, మార్చి 22

పేరుమోసిన దొంగ, సంధాన సరసింహను కవాడిగూడా నేరపరిశోధక పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వంసత దూబే నిన్న టాంక్‌బండ్ వద్ద సైకిల్ విడిభాగాలను దొంగిలించి తీసుకవెళ్ళుచుండగా అరెస్టు చేశారు. అక్కడికక్కడే అతనివద్దనుండి అనేక దొంగ సరుకులను కూడా వశంచేసుకున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీనుండి 15మంది సభ్యుల తొలగింపు

బొంబాయి, మార్చి 22

బొంబాయి నగరపాలక సంస్థ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ అభ్యర్థులుగా పోటీచేసినందుకు 15 మంది సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీనుండి తొలగించ బడ్డారు.

కార్యనిర్వాహక సంఘం తీర్మానం సమావేశమై పైనిర్ణయాని టించింది.

రోడ్ల నిర్మాణా[illegible] 2 లక్షల 37 [illegible]

నగర పాలక సంఘం[illegible] మంజూరు

హైదరాబాదు, మార్చి[illegible]

నగర పాలక సంస్థ వర్క్స్ [illegible] శ్రీ రంజీత్‌సింగ్ అధ్యక్షతను సమావేశమై రాజధానిలో రోడ్ల నిర్మాణానికి రు. 2,37,215 మంజూరు [illegible] ఈ రోడ్లను చంచల్‌గూడా, [illegible] గంజ్, చుడిబజార్, మంగల్[illegible] ఘోషామహాల్, జేలాపురా, సిద్ధంబర్ బజార్, హుస్సేనిఆలం, అసిఫ్‌నగర్, రాందర్ ఖాన్‌పేట, సబ్జిమండి, మల్లేపల్లి, నాంపల్లి, ఖైర్తాబాద్, ఆమీర్‌పేట, ముస్తఫాయిద్‌పురా, ఆగాపురా, ఖాసిపురా నియోజక వర్గాలలో నిర్మిస్తారు.

చుడిబజార్, ఘోషామహాల్, పద్మాబజార్, చార్‌మహాల్, ముస్తైదీపురా, కార్వాన్, గోల్కొండ, ఖైర్తాబాద్, జూబ్లిహిల్స్ ధూల్‌పేటలలో మురుగు కాల్వల నిర్మాణానికి మరమ్మత్తులకు మరో యి. 1,12,948 లను కూడా ఈ సంఘం మంజూరు చేసింది.

దారుషఫా ఆటస్థలం వద్ద ఒక పార్కును ఏర్పాటు చేయడానికి రు. 28,980 లను చుడిబజార్, చార్‌మహాల్, హైకోర్టు ప్రాంతాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయడానికి రు. 5,240 లను ఈ సంఘం మంజూరు చేసింది.

లావోస్‌లో తిరిగి యుద్ధ ప్రజ్వలన

రక్షణ మంత్రి ఫామీ నోసవాన్ ప్రకటన

వియంటైన్, మార్చి 22

థాయిలాండ్ సరిహద్దుకు 40 మైళ్ళ దూరంలో మున్న శాంకియంట్ ప్రాంతంలో వియత్‌మిన్ సైనికులు ప్రభుత్వ దళాలపై దాడి చేశాయని, వారివద్ద భారీ ఆయుధసంపత్తి కలదని లావోస్ రక్షణ మంత్రి ఫామీ నోసవాన్ నేడు ఇక్కడ వెల్లడించారు.

ఇది చిన్న సైజు గెరిల్లాదాడి అనే వార్తను ఆయన ఖండించారు. ఈ ప్రాంతాన్ని ఇంతకుముందుకొద్దిమంది స్థానికరక్షణ సైనికులు కాపాడుతుండేవారని, ప్రభుత్వం ఇంకా ఎక్కువ సైనికదళాలను అక్కడకు పంపుతున్నదని ఆయన వివరించారు.

న్యాయ మంత్రిత్వ శాఖలో ఇతోధిక కృషి

1960-61 సంవత్సరపు వార్షికనివేదిక

న్యూఢిల్లీ, మార్చి 22

కేంద్ర ప్రభుత్వానికాని, రాష్ట్ర ప్రభుత్వాలకుగాని ప్రమేయం ఉన్న బిల్లు క్రిమినల్ కేసులు సుప్రీంకోర్టు ముందుకి విచారణకు వచ్చినప్పుడు వాటి సంగతి చూడడానికి ఏర్పాటు చేసిన సెంట్రల్ ఏజెన్సీ సెక్షను, సమన్వయాన్ని, పొదుపును, సక్రమత్వర కార్య నిర్వహణనూ సాధించినట్లు 1960-61 వ సంవత్సరపు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక తెలుపుతున్నది.

పశ్చిమ బెంగాలు, అస్సాం, ఉత్తర ప్రదేశ్, కేరళ తప్ప తక్కిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కొంతవరకు మధ్యప్రదేశ్ యీ పథకంలో పాల్గొంటున్నాయి. పథకంలో పాల్గొంటున్న రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ప్రభుత్వమూ కలిసి ఇందుకయే వ్యయాన్ని భరిస్తున్నాయి.

న్యాయశాస్త్ర విషయాలపై ఇతర మంత్రిత్వశాఖలకు, ప్రభుత్వపు డిపార్టుమెంటులకు సలహా ఇవ్వడం న్యాయమంత్రిత్వశాఖ ముఖ్య విధి. స్వాతంత్ర్యానంతరం, ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాలలో న్యాయ మంత్రిత్వశాఖ నిర్వహించ వలసిన కార్యభారం చాలా పెరిగిపోయింది.

న్యాయశాస్త్ర వ్యవహారాల డిపార్టుమెంటు

న్యాయ శాస్త్ర వ్యవహారాల డిపార్టుమెంటు అనీ, లెజిస్లేటివ్ డిపార్టుమెంటు అనీ రెండు డిపార్టుమెంటులు యీమంత్రిత్వశాఖలో ఉన్నాయి.

సలహాలు, అస్తి బదిలీలకు సంబంధించినవని, ప్రభుత్వపు కేసుల నిర్వహణకు ఏర్పాట్లు, ఎన్నికల కమిషను ఆదాయపు పన్ను అప్పీళ్ళ ట్రిబ్యునల్‌కు సంబంధించిన విషయాలను న్యాయ శాస్త్ర వ్యవహారాల డిపార్టుమెంటు చూస్తుంది. ఈడిపార్టుమెంటును 5 సెక్షన్లుగా విభాగించారు. అవి: సలహాలు, లిటిగేషను, జుడీషల్ సెంట్రల్ ఏజెన్సీ, ఎలక్షను సెక్షన్లు.

లెజిస్లేటివ్ డిపార్టుమెంటు

సమీక్షా కాలంలో యీ డిపార్టుమెంటు అనేక బిల్లుల ముసాయిదాలను తయారుచేసింది. ఈ డిపార్టుమెంటులో తయారుచేసిన బిల్లులలో 67 బిల్లులను పార్లమెంటు శాసనము చేసింది ఇవికాక, కేరళ రాష్ట్రము విషయంలో 2 రాష్ట్రపతి చట్టాలు, ఒక ఆర్డినెన్సు, 5 రెగ్యులేషన్లను 1960-61 లో ప్రకటించి అమలు జరిపారు.

పార్లమెంటు సమీక్షా కాలములో ఆమోదించిన ముఖ్యచట్టాలలో కొన్ని ఇవి:- కంపెనీల సవరణ చట్టం, 1960 బొంబాయి పునర్వ్యవస్థీకరణ చట్టం, 1960; రాజ్యాంగం 9 వ సవరణచట్టం, 1960; మణిపూర్ భూమిశిస్తు, భూమి సంస్కరణల చట్టం, 1960; త్రిపుర భూమి శిస్తు, భూమి సంస్కరణల చట్టం, 1960; ఢిల్లీభూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం, 1960; ఏటా ఆమోదించబడిన లేదా అమలు జరుపబడిన కేంద్ర, రాష్ట్రశాసనాలు, ఆర్డినెన్సులు రెగ్యులేషన్‌ల సంగ్రహాన్ని యీశాఖ ప్రచురిస్తూ ఉంటుంది. ఈ డిపార్టుమెంటులో ప్రచురణలవిభాగం, అనువాద విభాగం అని ఉన్నాయి. అనువాద విభాగం చట్టాలు మొదలయినవాటికి హిందీఅనువాదాలు తయారుచేస్తుంది. సమీక్షా కాలంలో లాకమిషనుమూడు నివేదికలను సమర్పించింది. అంతేకాక అనేకవిషయాలకు సంబంధించిన శాసనాల నవరణ కార్యక్రమం కూడా సాగించింది.

హిందూ మతాదాయాల కమిషను

దేవాలయాలు, మఠాలు, ఇతర హిందూమత సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను పరిశీలించి తగు సలహాలు ఇవ్వడానికి 1960 మార్చిలో హిందూ మతాదాయాల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1960 మేలో కమిషను జారీ చేసిన ప్రశ్నావళికి 1000కి పైగా ప్రత్యుత్తరాలువచ్చాయి. అనేక విజ్ఞప్తి పత్రాలు కూడా కమిషనుకు సమర్పించ బడ్డాయి.

రాజధానిలో శాంతి భద్రతల సంరక్షణ

పోలీసుల జాగ్రత్తా చర్యలు

హైదరాబాద్, మార్చి 22

రాజధానిలో పెచ్చుపెరిగి పోతున్న రౌడీలను, ఇతర దుష్టశక్తులను అణచి వేయడానికి నగర పోలీసు అధికారులు దృఢతర చర్యలను తీసుకోబోతున్నారు.

ప్రథమ చర్యగా డిప్యూటీ పో

విజయవాడప్రాంతంలో పోలియోవ్యాధి

కూనూరు, విశాఖపట్టణముల నుంచి నిపుణుల రాక

విజయవాడ, మార్చి 22

విజయవాడలోనూ, బందరు తదితర ప్రాంతాలలోనూ ఉద్ధృతముగా వున్న పోలియో వ్యాధి కేసులు పరిశీలించి వ్యాధిగ్రస్తులనుండి "వైరస్" ను సేకరించడానికి కూనూరులోగల పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్ నుండి డాక్టర్ ఎ. బాల సుబ్రహ్మణ్యం ఇక్కడికి వచ్చారు.

ఆయన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కొందరు రోగులను పరీక్ష చేశారు.

బొంబాయి హాఫ్కిన్స్ ఇన్‌స్టిట్యూట్ నుండి ఇంకొక నిపుణుడు కూడా రాగలడని తెలియుచున్నది.

విశాఖపట్టణం నుంచి కూడా నిపుణులు రావచ్చును.

ఈ వ్యాధి మురుగు నీటి వ్యాప్తి వల్ల నీరు చెడిపోవడంవల్లనూ రావచ్చును. ఈ క్రిమి చాలా సన్నగా వుండి వడపోతను కూడా తప్పించుకోగలదట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యాధికారి మాట్లాడుతూ ఈ వ్యాధి ఇప్పుడు ఈ ప్రాంతంలో అంత ఉద్ధృతంగా లేదన్నారు. తగ్గుముఖం చూపిందని అన్నారు.

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు శ్రీ ఎం. ఎస్. దాసన్న మున్సిపల్ ఆరోగ్యాధికారి శ్రీ ఎస్. నరసింహస్వామి ఈ వ్యాధిగల రోగులకు చికిత్స చేస్తున్నారు.

భారత లక్ష్మీ బ్యాంకు ఉద్యోగుల గ్రంథాలయం

భారత లక్ష్మీ బ్యాంకు ఉద్యోగులు స్థాపించుకున్న గ్రంథాలయాన్ని శ్రీ నిలంరాజు వెంకట శేషయ్య ఉగాది నాడు ప్రారంభించారు.

శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహించారు.

పట్టణ కాంగ్రెసు కార్యాలయములో ఉగాది ఉత్సవం

విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యమున ఉగాది పండుగ శుభసమయమున కొత్తపేట మార్కెట్టువద్ద "గాంధి కళా సమితి" ప్రారంభోత్సవము జరుపబడినది.

ప్రభాతఫేరీతో కార్యక్రమము ప్రారంభింపబడినది. మహాత్ముని ఆరాధనలు జరుపబడినవి. కార్యాలయం పట్టణ యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు కాంగ్రెసు పతాకమును ఎగురవేసి. అనంతరము గాంధి కళా సమితి అధ్యక్షులు శ్రీ బాయన రామములు అధ్యక్షతన కార్యకర్తల సమావేశము జరిగినది. రాత్రి 8 గంటలకు కొత్తపేటమార్కెట్టువద్ద విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ తరఫున కార్యదర్శి శ్రీ ముమ్మనేని సత్రామయ్య అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది.

పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షులు రిట్టకవి వీరరాఘవయ్య పంతులు పట్టణ యువజనకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు ఉపన్యసిస్తూ బయిలక్ష్మీ ఆర్టు థియేటరు అధ్యక్షులు శ్రీ కొంగరాపి అప్పారావుగార్లు ప్రసంగించారు. అనంతరం సభాధ్యక్షులు గాంధి కళా సమితి అధ్యక్షులు శ్రీ బాయిన శ్రీరాములు గారిని, కార్యదర్శి శ్రీ బెవర కనకారావుగారి సభ్యులను సభకు పరిచయము చేశారు. రవిచంద్ర ఆర్టు థియేటరువారు శుభాకాంక్షలు చదివారు. శ్రీ బెవర కనకారావుగారు వందన సమర్పణ చేశారు.

కమల్ కుమార్ అండ్ కుమారి రమణగార్ల పాటకచ్చేరి విశేష ప్రజానీకము నుద్రోత లూగించింది.

భారత వైమానికదళ వార్షికోత్సవం

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 వ తేదీనని ర్వహణ

న్యూఢిల్లీ, మార్చి 22

భారత వైమానిక దళం 28 వ వార్షికోత్సవం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 వ తేదీ శనివారం నాడు జరుగుతుంది.

ఈ సందర్భంగా దేశంలోని వివిధ భారత వైమానిక దళ స్థావరాలలోనూ, కేంద్రాలలోనూ విన్యాసాలూ, ఆటల పోటీలూ వైమానిక దళ సాధన సామగ్రి ప్రదర్శనలూ జరుగుతాయి. గత సంవత్సరంలో వలెనే ఈ ఏడాది కూడా సాంస్కృతిక కార్యక్రమాలూ ఏర్పాటుచేసి వైమానికదళ సంక్షేమ సంఘానికి రొమ్ము వసూలు చేస్తారు. వైమానిక దళ కేంద్రాలను ప్రజలు సందర్శించడానికి ఆనాడు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

వైమానిక దళ కేంద్రాల వద్దగల అనుబంధ వైమానిక దళ శాఖలూ, జాతీయ సైనిక విద్యార్థి దళ వైమానిక శాఖలూ కూడా యీ ఉత్సవాలలో పాల్గొంటాయి.

ప్లవ సం॥ చైత్ర శు॥ సప్తమి
రా. 7-21 మృగశిర రా. 1-50
ఉ. శే. వ. 7-33 వరకు
(శాలివాహన శకము: 2-1-1883)
23-3-1961 గురువారము

"ఆరయ మిత్రద్రోహము దారుణమగు పాతకము గృతఘ్నతకంటెన్ వైరము గొని విడున వలయు నా రెండు దెఱంగుల వారి నాప్తుల నైనన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

23 మార్చి 1961
గురువారము

మన రాష్ట్రములో పరిశ్రమలు

శాసన సభలో పరిశ్రమలశాఖ మీద జరిగిన చర్చకు సమాధానము యిచ్చుచు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వము తీసికొనుచున్న చర్యలను, పారిశ్రామిక వేత్తలకు కలిగించుచున్న సౌకర్యాలను చక్కగా సమీక్షించియున్నారు. శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించినప్పటినుండి పారిశ్రామికాభివృద్ధి విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించుచున్నారు. ఇదిముదావహమైన విషయము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముపారిశ్రామికముగా మిక్కిలి వెనుకపడియున్నది. ఇందుకు కారణాలను గూడ శ్రీ సంజీవయ్యగారు పేర్కొనియున్నారు. మొదటిది అవసరమైన పారిశ్రామిక వాతావరణము లేకపోవుట, రెండవది తగిన యంత్రపరికరాల లోపము, మూడవది పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి దారులను అంగీకరింపజేయటకు కావలసిన పరిస్థితులు యేర్పాటు కాకపోవుట. ఈ లోటులను తొలగించి, రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికి శ్రీ సంజీవయ్యగారు గావించుచున్న చర్యలు త్వరలో ఫలవంతము కాగలవని ఆశించుచున్నాము.

తమ ప్రసంగములలో ముఖ్యమంత్రిగారు కొన్ని సూచనలు గావించియున్నారు. ఇందులో మొదటిది షార్కు చే పనూ నె ఉత్పత్తి ఫ్యాక్టరీ స్థాపన. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గోదావరి నదులతోపాటు పెద్ద చెరువులు అసంఖ్యాకముగా కలవు. మన మత్స్యసంపదను పూర్తిగా వినియోగించుకొనవలసిన ఆవశ్యకత కలదు. మత్స్య పరిశ్రమను సక్రమముగా అభివృద్ధిచేసినచో, మన రాష్ట్రములో ఇది యొక ప్రధాన పరిశ్రమగా పెంపొందగలదు. కావున డెబ్బది వేల రూపాయల ఖర్చుతో త్వరలోనే షార్కు చేపనూనె ఉత్పత్తి కర్మాగారము స్థాపించవలెనని ప్రభుత్వముచేసిన నిర్ణయము ఉపయోగకరమైనది. షక్కర్‌నగరులో కాగితము పరిశ్రమా గారమును యేర్పాటు చేయు విషయమై యీ నెలాఖరులోగా తుది నిర్ణయమును తీసికొనగలమనియు, తక్కువ ఉష్ణోగ్రత, కార్బొనైజేషన్ ప్లాంటును యేర్పాటుచేయు పథకమును పునః పరిశీలించగలమనియు ముఖ్యమంత్రిగారు తెలిపినారు. మొత్తము మీద యీ విషయమై అనుకూల నిర్ణయము జరిగి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదముకలుగగలదని ఆశించుచున్నాము.

ఈ వారము శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానము చెప్పుచు రాష్ట్రములో సైకిల్ పరిశ్రమను స్థాపించు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వము ఆమోదించలేదని ముఖ్యమంత్రిగారు వెల్లడిచేసియున్నారు. ముప్పది నుండి యేబది కోట్లరూపాయల ఖర్చుతో భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని యేర్పాటుచేయుంచుటకు రాష్ట్ర ప్రభుత్వము యావచ్ఛక్తిని ఉపయోగించి కృషి చేయగలదని ముఖ్యమంత్రిగారు తెలిపినారు. ఇటీవలరాజ్యసభలో ఒక సభ్యుడు యీ విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానము యిచ్చుచు కేంద్ర పరిశ్రమల మంత్రిగారు, యీ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను సమగ్రముగా రాష్ట్ర ప్రభుత్వము, కేంద్రమునకు అందజేయలేదని తెలిపినట్లు మాకు జ్ఞాపకము. రాష్ట్ర ప్రభుత్వము సమగ్రమైన వివరాలను యెందుకు అందజేయలేదో తెలియదు. ఈ పథకమును గూర్చి పూర్తి వివరాలను కేంద్రమునకు రాష్ట్ర ప్రభుత్వము త్వరలో అందజేసి, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌లో స్థాపిత మగునట్లు ప్రయత్నించగలదని ఆశించుచున్నాము. పదికోట్ల పెట్టుబడితో సింథటిక్ మందుల కర్మాగారమునుస్థాపించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్రమును కోరినట్లు ముఖ్యమంత్రిగారు వెల్లడిచేసియున్నారు. అంతే కాదు, ఒక చిన్నరకపు ఇనుము, ఉక్కు ప్లాంటునుగూడ యీ రాష్ట్రములో స్థాపించవలెనని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రమును కోరినట్లు ముఖ్యమంత్రిగారు తెలిపియున్నారు. ఈ వివరాలు పరిశీలించినప్పుడు కేంద్ర ప్రభుత్వము యీరాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికి యెటువంటి సహకారము యీయలేదని మరొకమారు వెల్లడియగుచున్నది. ఇది మిక్కిలి అన్యాయము. మొదటి రెండు ప్రణాళికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భారీ పరిశ్రమలు యేమియునుస్థాపితముకాలేదు మొదటి రెండు ప్రణాళికలలో జరిగిన అన్యాయము మూడవ ప్రణాళికలోగూడ జరుగకుండునట్లుగా సకాలములో జాగ్రత్త వహించవలసి యుండును. పారిశ్రామికాభివృద్ధికి కేంద్రప్రభుత్వ సహకారము మిక్కిలి అవశ్యకము. ఇప్పటి వరకు ఆ సహకారము యేమాత్రము లభించకపోవుట శోచనీయము. ఇకముందు అనగా మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికి కావలసిన ప్రాజక్టులను యేర్పాటు చేయునట్లుగా రాష్ట్ర ప్రభుత్వము ప్రయత్నించియిందుకు కేంద్రప్రభుత్వ సహకారమును సంపాదించగలదని ఆశించుచున్నాము.

రాష్ట్రములో పరిశ్రమల స్థాపనకు దోహదము కలిగించు నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మూడుసంస్థలను స్థాపించినది. మొదటిది ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్; రెండవది లఘుపరిశ్రమల కార్పొరేషన్; మూడవది ఆంధ్రప్రదేశ్ గనుల కార్పొరేషన్. రాష్ట్రములో పరిశ్రమల స్థాపన అవకాశాలను పరిశీలించి, ఆ అవకాశాలను పూర్తిగా వినియోగించు కొనుటకు కావలసిన పథకాలను సిద్ధము చేసి పారిశ్రామిక వేత్తలను యీ పథకాల అమలుపట్ల శ్రద్ధ వహించునట్లుగా కృషిచేయుట యీ మూడు సంస్థల ప్రధాన ఆశయమై యున్నది. ఈ మూడు సంస్థలు పరస్పర సహకారముతో పని జేయవలసి యుండును. ఈ సంస్థల కృషికి కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహము లభించవలసియుండును. ఇందుకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రయత్నము చేయవలసి యుండును. ఆ ప్రయత్నము గట్టిగా జరిగి, ఫలవంతమై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగములో నవయుగోదయము కాగలదని విశ్వసించుచున్నాము.

రాష్ట్రంలో పరిశ్రమలు:

కేంద్రం పట్ల ప్రజల అనుమాన దృష్టి

కేంద్రానికి తెలుపబడిందంటూ ప్రభుత్వం చేసిన కృషిపై ముఖ్య మంత్రి వివరణ

పరిశ్రమ పద్దుల కామోదం

హైదరాబాదు, మార్చి 22

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఖర్చు ఎందుకు అధికంగా ఉంటున్నదో విచారించి ఇతర రాష్ట్రాలలో మాదిరి రేటుకు పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయడానికిగల సావకాశాల పరిశీలనకై ఒక కమిటీని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నియమించగలదని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య వెల్లడించారు.

రాష్ట్ర శాసనసభలో నేడు పరిశ్రమలశాఖ పద్దులపై చర్చకు జవాబిస్తూ ముఖ్యమంత్రి యీ ప్రకటన చేశారు. అన్ని కోత తీర్మానాలు త్రోసివేయబడినపిమ్మట 7.58కోట్ల పైబడిన పరిశ్రమలశాఖ పద్దులను అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిమంతంచేయడానికి జరిగినకృషి నాయనవివరిస్తూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు స్థాపించదలిచిన వారికి కొన్ని సౌకర్యాలు కన్సెషన్లు మంజూరుచేయవలసిందనీ రాష్ట్రంలో కేంద్రపరిశ్రమల స్థాపన పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని గురించి కేంద్రానికి వ్రాశామని ముఖ్య మంత్రి అన్నారు. భారీ పరిశ్రమల్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయక పోతున్నందున రాష్ట్రప్రజలు కేంద్రంపట్ల అసమానం ప్రదర్శిస్తున్నారనీ యీవిషయం చాలతీవ్రంగా శ్రద్ధగా ఆలోచించాల్సినదనీ కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈఅభిప్రాయంపట్ల కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహాదర్ శాస్త్రిప్రధాని శ్రీ నెహ్రూల దృక్పథం ఆకర్షింపబడినట్లు కూడా ఆయన అన్నారు బహుళా యీకృషి వల్లకాలోలు సింథటిక్ మందుల కర్మాగారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించబడిందని శ్రీ సంజీవయ్య ప్రస్తావించారు

తెలోస్లావేకియాతో కలిసి 50 కోట్ల ఖర్చుతో ఏర్పరచ తలపోస్తున్న భారీ విద్యుత్పరికరాల కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు కాగలదని దీని వల్ల 25వేలమందికి జీవనోపాధికల్పింపబడుతుందనీ యీకర్మాగారం ద్వారా మరొలక్ష మందికి ఉపాధికలిగించే ఇతర పరిశ్రమలు కొన్ని ఏర్పాటుకాగలవనీ ముఖ్యమంత్రి అన్నారు.

విద్యుచ్ఛక్తిని తక్కువ రేట్లకు పరిశ్రమలకై సప్లయిచేయడానికి, అమ్మకంపన్ను విధింపువిషయంలో అనువైన సర్దుబాట్లు చేసేందుకు, రాష్ట్రంలో తగు పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయ ప్రయత్నిస్తున్నదనీ ముఖ్యమంత్రి తన ప్రసంగంలో తెలిపారు.

25కోట్ల ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ 4కోట్ల సిమెంటు ఫ్యాక్టరీ (విశాఖపట్నం) లైసెన్సులు ఇవ్వబడ్డాయనీ రాష్ట్రంలోని వారే కాక ఇతర రాజ్యాలవారు కూడా మన రాష్ట్రములో పరిశ్రమలు స్థాపించేందుకు ఉత్సాహం చూపుతున్నారనీ రాష్ట్రములో ఉన్న వివిధప్రదేశాల్లో ఏయే పరిశ్రమలు అభివృద్ధిచెందే అవకాశం ఉందో పరిశ్రమల శాఖ డైరెక్టరు సమగ్ర నివేదిక తయారు చేస్తున్నారనీ దాన్ని ప్రభుత్వం ప్రకటిస్తుందనీ ముఖ్య మంత్రి వివరించారు.

షోంబే మొబుటుల విచారణకు పెట్టాలి

సమితి జనరల్ అసెంబ్లీలో రష్యా ప్రతినిధి అభ్యర్థన

న్యూయార్క్, మార్చి 22

కాంగో పరిస్థితిని చర్చించడానికి సమితి జనరల్ అసెంబ్లీ సర్వసభ్య సమావేశం నిన్న ప్రారంభమైనది.

దీనిలో సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రిగ్రోమికో మాట్లాడుతూ కాంగోపై బెల్జియం దురాక్రమణ జరిపిందన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డును గూడ భర్తరామాండలి తీసుకున్న నిర్ణయాలకు తప్పుడు వ్యాఖ్యానాలిచ్చారని వానిని సరిగా అమలు జరుపలేక పోయారని ఆరోపించారు. వలసతత్వవాదులకు మద్దతుగా వీరు నిలుస్తున్నారన్నారు. సమితి సేనలు అక్కడ ఉండగానే కాంగో పార్లమెంటు సమావేశం కాకుండాను అక్కడి చట్టబద్ధ ప్రభుత్వం నామరూపాలు లేకుండాను చేయబడిందన్నారు.

బెల్జియమును దురాక్రమణదారుగా ప్రకటించాలని కటాంగా అధిపతి షోంబేను మేజర్ జనరల్ మొబుటును అరెస్టుచేసి విచారణ జరుపాలని గ్రోమికో కోరాడు. చట్టబద్ధమైన గిజెంగా ప్రభుత్వానికి సమితి పూర్తి సహకారాలు ఇవ్వాలని సూచించాడు.

దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానం రూపుమాయాలి

అందాకా ఇండియా విశ్రాంతి పొందదని శ్రీ సి. ఎస్. ఝా

న్యూయార్క్, మార్చి 22

దక్షిణాఫ్రికాలోని అసమానత్వం జాతి విచక్షణ విధానం రూపుమాసే వరకూ భారతదేశం విశ్రాంతి వహించబోదని ఐక్యరాజ్య సమితిలోని భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా నిన్న ప్రత్యేక సంఘం సమావేశంలో ప్రకటించారు.

దక్షిణాఫ్రికాలో ఇండియా, పాకిస్తాన్ పౌరుల పట్ల చూపబడుతున్న ప్రవర్తనను గురించి మాట్లాడుతూ శ్రీ ఝా యీ విషయములో ఇండియా-పాకిస్తాన్‌లలోని కోట్లాది ప్రజలు ఇతర దేశస్థులెందరో అండగా ఉన్నారన్నారు.

పాడి పశువుల పురుగు జబ్బు

కొత్త మందు: "ప్రోమిన్‌టిక్"

లండన్ మార్చ్ 22

ఆవులకూ, బర్రెలకూ, గొర్రెలకూ, తదితర పాడిపశువులకూ వచ్చే పురుగు వ్యాధి నివారణకు కొత్త మందును కనిపెట్టినట్లు లండన్‌లోని ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ సంస్థ ప్రకటించినది. పాడిపశువుల జీర్ణకోశవ్యాధులను నివారించే మందును ఈసంస్థ శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఇప్పుడు వాడుకలో ఉన్న మందులు రెండుమూడు మోతాదులు వేస్తేగాని పాడిపశువులకు పురుగుబెడద తగ్గడంలేదు. ఈ కొత్తమందు ఒక్క మోతాదు వేస్తే చాలు. దీని పేరు "ప్రోమిన్‌టిక్". పశువులకు ఈమందు వేస్తే పాలరంగు మారటంవంటి ఇతర జబ్బులేమీరావు. జీర్ణకోశంలో పురుగులుచేరే వ్యాధులలో ప్రపంచంలో ఏటేటా చాలా పశువులు మరణించడం, కొన్ని లక్షల గ్యాలన్ల పాలు తోల్పోవడం జరుగుచున్నది.

మద్రాస్ రాష్ట్రంలో స్టీల్ రోలింగ్ మిల్లు

కొత్త ఢిల్లీ, మార్చి 22

సాలుకు 20 వేల టన్నుల ఉత్పత్తి చేసే స్టీల్ రోలింగ్ మిల్లు మద్రాస్ రాష్ట్రంలో పబ్లిక్ విభాగంలో ఏర్పరచబడుతుంది.

రాజధానిలో వైశ్య అతిథి గృహం

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ఐదవ మహాసభలో విరాళాలకై వాగ్దానాలు

హైదరాబాదు, మార్చి 22

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ఐదవ మహాసభ జనగామ (వరంగల్ జిల్లా) లో ఈ నెల 11, 12 తేదీలలో మహాసభ అధ్యక్షులు శ్రీ కె ఆర్. కృష్ణయ్యశెట్టి అధ్యక్షతన జరిగినది. 11వతేది ఉదయంశ్రీలనిశెట్టి వీరయ్య కవి స్వాగత పద్యములతో కార్యక్రమము ప్రారంభమైనది. శ్రీ గుండా రాములుశ్రేష్ఠి (మంచిర్యాల)జాతీయ పతాకోత్సవము జరిపినారు. శ్రీ మాలే అంజయ్యశ్రేష్ఠి (జనగామ) వాసవీ పతాకోత్సవము జరిపినారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ చందా నరసింహారాములు శ్రేష్ఠి స్వాగతము చెప్పినారు. శ్రీ అన్నవరపు సుబ్బారావుగుప్త (విజయవాడ) మహాసభను ప్రారంభించినారు. రాజధానీ నగరములో వచ్చి పోయే వారి ఉపయోగార్థము అతిథి గృహము అవసరమని విజ్ఞప్తి చేయగా వెంటనే ప్రముఖులు ఎనిమిది వేల రూపాయలు విరాళములు వాగ్దానము చేసినారు.

సాయంత్రము సన్మాన సమ్మేళనము శ్రీ పెద్ది నారాయణ శ్రేష్ఠి అధ్యక్షతన జరిగినది. జనగామ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జిడిగెం రాజలింగయ్య శ్రేష్ఠి సభను ప్రారంభించినారు. కవులు, కళాకారులు, శాసన సభ్యులు, పురపాలక మరియు పంచాయతీ సమితి సభ్యులకు సన్మానము చేయబడినది.

12 వ తేదీ ఉదయం జనగామలో సుమారు యాబది వేల రూపాయలతో నిర్మించిన వైశ్య విద్యార్థి వసతి గృహమునకు శ్రీ ఆకుల వెంకటయ్య శ్రేష్ఠి (జనగామ) ప్రారంభోత్సవము జరిపినారు. శాలూకాలోని వైశ్యులు సుమారు మూడు వేల రూపాయలు విరాళమొసగి ప్రోత్సహించినారు.

పగలు మహిళా సభ శ్రీమతి తేరాల మాణిక్యాంబ (హైదరాబాదు) అధ్యక్షతన జరిగినది. జనగామ వాస్తవ్యురాలు శ్రీ ఆకారపు విశాలాక్షమ్మ, (ఆహ్వాన సంఘాధ్యక్షురాలు) స్వాగతము చెప్పినారు. శ్రీమతి పెద్ది సులోచన (ఆహ్వాన సంఘ కార్యదర్శిని) శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మ (తెనాలి) మొదలగు వారు ఉపన్యసించినారు.

సాయంత్రము మహాసభ చివరి సమావేశము జరిగినది.

భారత హోంశాఖ మంత్రి గోవింద వల్లభ పంత్, మాజీ న్యాయమూర్తి సర్ ముత్తా వెంకటసుబ్బారావు మాజెట్టి హన్మయ్యగుప్త (సికింద్రాబాదు) మాజేటి పున్నయ్య (గుంటూరు) లమృతపట్ల సంతాప తీర్మానములు చేయబడినవి.

గత సంవత్సరము లక్ష రూపాయల నిధిని వసూలు చేయవలెనని చేసిన తీర్మానము దరిమిలా దానిని అతిథి గృహ నిర్మాణమునకు వినియోగించవలెనని తీర్మానించబడింది. కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలను స్థాపించ వలెనని మల్టిపుల్ టాక్సుకు బదులు దానికి సమానముగా ఆదాయం వచ్చునట్లు ఉత్పత్తి పన్నునువిధించి సేల్సుటాక్సును రద్దు చేయవలయుననీ రాష్ట్రములోని వైశ్య జనాభాను సేకరించవలెననీ తీర్మానించ బడినవి

శ్రీశైల క్షేత్రములో సత్రము కట్టుటకు అన్న దానమునకు విరివిగా సహాయము చేయవలెనని విజ్ఞప్తి చేయబడినది.

జిల్లాలోను విద్యార్థులకు మహాసభ ఇచ్చుచున్న అప్పులను ఇకముందు వైశ్య విద్యార్థి వసతి గృహమువారే ఇవ్వవలెనని కోరుతూ, టిక్కెట్ల ద్వారా వసూలు చేయుచున్న వైశ్య నిధిని వసూలు చేయకూడదని తీర్మానించ బడినది.

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక వర్ధంతిరోజు ప్రభుత్వమువారు సెలవుగా ప్రకటించవలెననియు, ప్రభుత్వ కార్యాలయములలో వారి చిత్రపటమును ఏర్పాటు చేయవలెననియు జీవిత చరిత్ర ప్రకటించ వలెననియు ప్రభుత్వమును కోరుతూ తీర్మానించ బడినది కూడా.

ప్రతిరోజు రాత్రి వినోద కార్యక్రమములు జరిగినవి. సుప్రసిద్ధ బాలనటి కుమారి శశికళ (మద్రాసు) కుమారి చెలువూరి శోభరాణి వారి బృందము (వరంగల్) కుమారి జె విజయ (వరంగల్) నృత్యము కుమారి వేములపల్లిఇందిరా (ఖమ్మం) కుమారి గుండా కరుణామయి (మంచిర్యాల) వారి సంగీత కచేరి జరిగినవి శ్రీ నేరేళ్ళ వేణుమాధవ (వరంగల్) ధ్వని అనుకరణలను ప్రదర్శించినారు శ్రీ ఆచార్య గర్రె వీరరాఘవగుప్త (గుంటూరు) వారి శిష్యులు వ్యాయామ ప్రదర్శనలు జరిపినారు. కొత్త సంవత్సరానికి శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి అధ్యక్షులుగానూ, శ్రీ తేరాల జగదీశ్వర్ గుప్త కార్యదర్శిగానూ మరి 24 మంది సభ్యులతో కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది. శ్రీ కొణిజేటి మల్లయ్యగుప్త శ్రీ చందా యాదగిరి అభివందనములతో సభలు ముగిసినవి.

నల్లగొండజిల్లా మఠంపల్లి గ్రామ మహిళా పంచాయతీ సభ్యులతో రాష్ట్ర ప్రణాళిక సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి యీ నెల 19 న ముచ్చటిస్తున్నప్పటి దృశ్యం.

మఠంపల్లి గ్రామాభివృద్ధి కృషికై జరిగే వ్యయం

రాష్ట్ర ప్రభుత్వము సగం భరిస్తుందని ప్రణాళికా మంత్రి వాగ్దానం

(మా విలేఖరి)

నల్లగొండ, మార్చి 22

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా వ్యవహారాల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి హుజూరునగర్ తాలూకాలోని మఠంపల్లి గ్రామానికి అరుదెంచిన సందర్భములో స్థానిక పరిసర గ్రామాలప్రజలు మంగళ వాద్యాలతో ఘనమైన స్వాగతము ఇచ్చారు. మంత్రి వెంట నల్లగొండ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డికూడా ఉన్నారు. మఠంపల్లి గ్రామము శ్రీ జి. యస్. రెడ్డి స్వస్థానం.

మఠంపల్లి పంచాయతీ కమిటీ భవనానికి మంత్రి శ్రీ వి. రంగారెడ్డి లాంఛన ప్రాయముగా శంకుస్థాపన చేశారు. తదుపరి స్థానిక కేథలిక్ చర్చి ప్రాంగణములో ఏర్పాటు జేయబడిన సమావేశములో మంత్రికి వివేకవర్ధని మిషన్ స్కూల్ తరఫున ఒక సన్మాన పత్రము సమర్పించబడినది. స్థానిక మహిళా మండలిచే మహిళా గ్రామ పంచాయతీచే సన్మాన పత్రములు సమర్పించబడినవి. (ఈ గ్రామ పంచాయతీ కమిటీకి మొత్తము మహిళలే సభ్యురాండ్రుగా ఎన్నుకొనబడ్డారు).

ఈ సమావేశములో మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగిస్తూ ఈ గ్రామ పంచాయతీకమిటీకి మొత్తము స్త్రీలు ఎన్నుకొనబడినారన్నంత మాత్రాన తాను సంతోషింప లేనన్నారు. పూర్తి మహిళలతో ఎన్నికైన ఈ పంచాయతీకమిటీ అభివృద్ధి కార్యక్రమాల విజయానికి నిర్విరామ కృషి చేసి గ్రామాన్ని సంపూర్ణముగా అభివృద్ధి పరచి ఇతర గ్రామాలకు ఈ గ్రామము ఆదర్శ ప్రాయము కాగలిగిన తాను సంపూర్తిగా సంతోషిస్తానన్నారు.

గ్రామానికి అవసరమగు ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్నీ ప్రభుత్వమే నిర్వహించాలనే ఆకాంక్ష అంతసమంజసమైనది కాదనీ ప్రభుత్వ ఆర్థికస్థితిని కూడ అర్థము చేసుకోవాలనీ మీరు చెల్లించే పన్నులతోనే మీ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందనీ ఆయన తెలిపారు.

గ్రామానికి అవసరమనిపించే చిన్న చిన్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ పంచాయతీకమిటీ ద్వారానో, పంచాయతీ సమితి ద్వారానో, జిల్లా పరిషత్ ద్వారానో నెరవేర్చుకోవాలన్నారు. అయితే ఈ గ్రామానికి తానొక సహాయము చేయగలనంటూ మంత్రి శ్రీ రంగారెడ్డి మఠంపల్లి గ్రామాభ్యున్నతికి చేసే ఏ కార్యక్రమానికైనా జరిగే వ్యయములో సగ భాగము రాష్ట్ర ప్రభుత్వము భరించే విధముగా చేయగలనని ప్రకటించారు. సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

మూడవ ప్రణాళికలో రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తము 906 కోట్ల రూపాయలు కేటాయింపబడినవన్నారు ఇందులో 65 కోట్ల రూపాయలు విద్యుచ్ఛక్తికై ప్రత్యేకింపబడినవన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా విద్యుత్ సౌకర్యము కావాలని ప్రజలు కోరుచున్నారు. అందుకని విద్యుదుత్పాదక కేంద్రాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అందుకై మనము అతి త్వరలో శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని మంత్రి చెప్పారు.

బెరుబారి మార్పిడి

రిట్ పిటీషను కొట్టివేత

న్యూఢిల్లీ, మార్చి 22

బెరుబారిని పాకిస్తాన్‌కు మారుస్తూ భారత ప్రభుత్వం చేసిన శాసనం చెల్లనేరదని సతీశ్ చంద్రరాయ్ ప్రధాన్ మరో ఇద్దరు పెట్టుకున్న రిట్ పిటీషను నిన్న ప్రాథమిక విచారణ తర్వాత సుప్రీం కోర్టు కొట్టివేసినది.

రాజకీయ బాధితుని నిర్వచనం

హైదరాబాదు, మార్చి 22

భారత జాతీయ కాంగ్రెస్ పట్ల భక్తి విశ్వాసాలు కలిగి లేనివారు తెలంగాణాలో రాజకీయ బాధితుల నిర్వచనం క్రిందికి రారని వారు రాజకీయ బాధితులకు లభించే సౌకర్యాలకు అర్హులు కారని రాష్ట్ర ప్రభుత్వ ఉ

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు [illegible] కోట్లు

అసెంబ్లీలో అనుబంధ పద్దుల ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 22

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో 1960-61 సంవత్సరానికి అనుబంధ పద్దులను ప్రతిపాదించారు. దీనిలో ప్రతిపాదింపబడిన మొత్తము వ్యయము రు. 18,88,28,600 అనుబంధ పద్దులోని ప్రధానాంశాలు ఒకటి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ సంవత్సరం అయ్యే 9 కోట్ల 82 లక్షల ఖర్చు. రెండవది ఒకకోటి రూపాయలకు పైగా అదనపు ఖర్చులు. కొత్తగూడెం ఎరువుల కర్మాగారద్వారా, కోస్తాలోని చేరులు పట్టణాలు గ్రామాలనుంచి మార్కెటింగ్ పట్టణాలకు రోడ్లు వేసేందుకు అయ్యే 2 లక్షల ఖర్చు ఈపద్దుల్లోనే వున్నవి. హైదరాబాదులో ఒక జంక్షన్ ప్రదర్శనశాల స్థాపించేందుకు 4 లక్షల 50 వేలు, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల్లో మహిళా ఉద్యోగ వధశాలల్ని అమలు పెట్టేందుకుగాను మూడు లక్షలు, నిజామాబాదులోని నవ్వుతూర పంచదార ఫ్యాక్టరీ పెట్టుబడిలో ప్రభుత్వం భాగంక్రింద 20 లక్షలు, ఇవన్నీ నేడు ప్రతిపాదించిన సప్లిమెంటరీ పద్దులలో వున్నవి.

18 కోట్లకు పైగా ఖర్చుతో కూడుకున్న ఈ అనుబంధ బడ్జెట్‌ను మార్చి 24 నాడు చర్చించాలని సభాపతి శ్రీ కాళేశ్వరరావు సూచించారు.

—...

కాంగోలో తీవ్ర విషమ పరిస్థితి

రాజీ సంఘం నివేదిక

న్యూయార్క్, మార్చి 22

కాంగో రిపబ్లిక్‌లో పరిస్థితి మరీ విషమంగా ప్రమాదకరంగా ఉందని ఐక్యరాజ్య సమితి రాజీ సంఘం తన నివేదికలో పేర్కొన్నది. ఈ క్లిష్టతకు పరిష్కారం సాధించబడకుంటే కాంగోకు తద్వారా ఆఫ్రికాకేకాక ప్రపంచానికే ప్రమాదకరమైన పరిస్థితులేర్పడగలవని ఆ నివేదికలో హెచ్చరించబడింది.

కాంగోలో యీ రాజీ సంఘం 2 నెలలు పర్యటించింది.

హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

ప్రకటన

(1956 కంపెనీల చట్టము యొక్క 412 (2) సెక్షన్ ప్రకారం)

1962 సెప్టెంబర్ 16 వ తేదీ ఆఖరివరకు కంపెనీ ప్రాధేయపడ్డ అమ్మకపు ఏజంట్లుగా మెసర్స్ ఖాన్‌బహద్దూర్ అహమద్ అల్లాఉద్దీన్ & కంపెనీవారిని వుంచుటకుగాను కేంద్ర ప్రభుత్వామోదమునకై దరఖాస్తు తయారుచేయబడుచున్నదని ఇందుమూలమున కంపెనీ సభ్యులకు తెలియజేయనైనది.

అమ్మకపు ఏజంట్లుగా మెసర్స్ ఖాన్‌బహద్దూర్ అహమద్ అల్లాఉద్దీన్ కంపెనీవారి నియామకము యొక్క నిబంధనలు, షరతులు కలిగియున్నట్టి అగ్రిమెంటును కంపెనీ రిజిష్టర్డు కార్యాలయములో పనిదినములలో కంపెనీ సభ్యులు తనిఖీ చేసుకొనుటకు వుంచనైనది.

9-6-100, బషీర్‌బాగ్, హైదరాబాద్-1. } హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఎన్. భగవాన్‌దాస్ ఐ.ఎ.ఎస్. మేనేజింగ్ డైరెక్టర్.

హైదరాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు సప్లయికానట్టివారు, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయముతో సంప్రదించవచ్చును. టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు చూపించవలసియుండును.

7.00-20 నెంబర్లు 45 నుండి 53
7.50-20 నెంబర్లు 615 నుండి 635
8.25-20 నెంబర్లు 561 నుండి 611
9.00-20 నెంబర్లు 86 నుండి 90

29-3-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.

21 వ సంయుక్త వారము
ఎన్.ఎ.టి. వారి
శ్రీసీతారామ కళ్యాణమ్
(తెలుగు)
రహత్ - ముషీరాబాద్
రీగల్ - ఖైరతాబాద్
2 ఆటలు : 5-45, 9-30 గం॥
రేపటి నుండి :
నాగేశ్వర్ - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
దిల్‌కుష్ - బోధన్
—ఈస్టు ఇండియా విడుదల.
(Trupix)

నేటి రాత్రి
శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి
ఉషా పరిణయం
రాయల్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు : 6-00, 9-30.
మార్కండేయ- వరంగల్
—ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

పారిశ్రామిక వేత్తల సమావేశం

పారిశ్రామికాభివృద్ధి అంశాల చర్చించేందుకు ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 22

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికై పారిశ్రామిక వేత్తలకు ఏయేసౌకర్యాల కల్పించాలో చర్చించేందుకు ప్రభుత్వం త్వరలో పారిశ్రామికవేత్తల సమావేశ పరచగలదని పారిశ్రామికాభివృద్ధికి అవసరచర్యల తీసుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్ననూచించారు. ఇంతవరకు వ్రాభుత్వం తీసుకున్న చర్యలుపమిటో వివరించారు.

ఈరాత్రి రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ ఇచ్చిన విందులో ముఖ్యమంత్రి ప్రధానఅతిథిగా పాల్గొంటూ రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడిఉన్న విషయాన్ని ప్రభుత్వం ఎరిగిఉన్నదనిపారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వ స్థాయిలో తగు కృషి జరుగుతున్నదని తెలిపారు. భారీ పరిశ్రమల స్థాపనకు కేంద్రాన్ని ఒప్పించ ప్రయత్నిస్తున్నదన్నారు.

ఈ ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎమ్. రామరావు ప్రభుత్వానికి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సాధనలో పారిశ్రామిక వేత్తలనుండి అవసరమైన సహాయం లభించగలదని హామీఇచ్చారు.

—

వెర్వోర్డ్ నిరసన ప్రదర్శనలు

కేప్‌టౌన్, మార్చి 22

కామన్వెల్తునుండి దక్షిణాఫ్రికా వైదొలగ నిశ్చయిస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని వెర్వోర్డు లండన్‌లో ప్రకటించి వచ్చినందుకు నిరసనగా 2 వేల మంది స్త్రీపురుషులు ప్రదర్శనలు జరిపారు.

తిరిగి కామన్వెల్తులో చేరాలి, వెర్వోర్డు గో బ్యాక్ అని నినాదాలు చేశారు.

ఈ నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలో నేటాల్ రాష్ట్రరాజధానిపీటరామారిట్‌బర్గులో జరిగాయి.

బహిరంగసభలో "గాడ్ సేవ్ ది క్వీన్", "డై స్టైం" గీతాలు ఆలపింపబడ్డాయి.

హైద్రాబాదు-ఎ

శుక్రవారం, మార్చి 24

05.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: శ్రీరామ వర్ణనం, 7.00 తె-వా, 7-15 టి.ఎమ్. త్యాగరాజన్, 7.40 గాంధీకథ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 స్త్రీలకు (హిందీ). 1-30 నూర్జహాన్ బేగం, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వివరణ, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీ కథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రేలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కోటిగుండెల పిలుపు నాటిక రచన: సత్యం శంకరమంచి, 9.45 నూర్జహాన్ బేగం, 10-00 శంకర్‌రావు విజాపూర్కర్: వేణువు, 10-10 నూర్జహాన్ బేగం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె. 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వరె. 1-00 వయొలిన్ త్రయము: నిలయ విద్వాంసులు, 1-30 హైద్రాబాద్ ఎ వరె, 2-00 వీణ: నిలయవిద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వరె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వరె, 9-00 అం-వా, 9-15 భక్తిమకరంద్, 9-30 హైదరాబాద్ ఎ వరె. 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వరె. 7-40 గాంధీ కథ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 తె సుబ్బులక్ష్మి: వీణ, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రేలే), 9-00 అం-వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయం డి. పట్టపతి, 9-30 కోటిగుండెల పిలుపు నాటిక 9-45 తె. సుబ్బులక్ష్మి: వీణ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

—

అఫ్గన్ నూతన సంవత్సరాభినందనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

అఫ్గన్ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అఫ్గన్ రాజుకు, ప్రధాని నెహ్రూ అఫ్గనిస్తాన్ ప్రధాన మంత్రికి యీక్రింది అభినందన సందేశాలు పంపారు.

రాష్ట్రపతి తమ సందేశంలో ఇలా తెలిపారు:

అఫ్గన్ నూతన సంవత్సరాదివాడు మీకు మీ ప్రభుత్వానికి మీ ప్రజలకూ భారత ప్రభుత్వం తరపునా, భారత ప్రజల తరపునా, నాతరపునా హృదయపూర్వకాభినందనలు. మీరు ఆరోగ్య సౌఖ్య సంపదలు కలుగాలనీ, మీప్రజలు నిరంతర సౌభాగ్యంతో వర్ధిల్లాలనీ మా గాఢమైన ఆకాంక్ష.

భారత ప్రధాని తమ సందేశంలో ఇలా తెలిపారు;

అఫ్గన్ నూతన సంవత్సరాది శుభ సందర్భంలో మీకు నాతరపునా, నా సహచరుల తరపునా హృదయపూర్వకాభినందనలు. మీకుశుభం కలుగాలనీ, మీఅఫ్గన్ ప్రజలు సుఖ సంపదలతో వర్ధిల్లాలనీ మా గాఢమైన ఆకాంక్ష. మన ఉభయ దేశాలమధ్య ఇప్పుడు నెలకొని ఉన్న స్నేహ సంబంధాలు వచ్చే సంవత్సరంలో మరింత దృఢతరం కాగలవని ఆశిస్తున్నాను.

నాగార్జున సాగర్ పరిసరాలలో మశూచి

అదుపులోనికి తేబడిందని ఆరోగ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 22

నాగార్జునసాగర్ కాల్వ దగ్గరలో వున్న చింతపల్లి కార్మిక కేంద్రంలోను, గుంటూరు జిల్లాలోని పల్నాడు తాలూకాకు చెందిన ఓపిచర్ల, అడ్డిగోపాల గ్రామాలలోను గత నెల మశూచి వ్యాధి వ్యాపించినది. ఫిబ్రవరి 24 నుంచి ఆ వ్యాధి అరికట్టబడినదని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డి, శ్రీ బి. శంకరయ్యలు ప్రతిపాదించిన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ పైవిధంగా తెలిపారు.

వ్యాధి 597 గురికి సోకినదని, వారిలో 104 గురికి తీవ్రంగా వుండినదని మంత్రి అన్నారు.

వ్యాధి వ్యాప్తి చెందుటకు నాగార్జున సాగర్‌లోని కార్మిక కేంద్రాలే ప్రధాన కారణాలనీ, కార్మికులు ఎవ్వరికీ వ్యాధి విషయం తెల్పక అటు ఇటు సంచరించటంవల్ల వ్యాధిమిక్కిలి వ్యాపించుట జరిగినదని మంత్రి అన్నారు.

ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అక్కడికి వెళ్ళి తగుచర్యలు తీసుకున్నారు. సుమారు 7615 గురికి మొదటి పర్యాయం, మరో 54791 గురికి రెండవ పర్యాయం టీకాలు వేయబడినవి. పదిమంది ఆరోగ్యశాఖ అసిస్టెంట్‌లు, 8 గురు ప్రత్యేక ఆరోగ్య ఇన్‌స్పెక్టర్లు అక్కడ నియమించబడ్డారని శ్రీ పి.వి.జి. రాజు తెల్పారు.

—

విజయవాడలో నీటి కొరత

విజయవాడ, మార్చి 22

విజయవాడ పట్టణంలో నీటి ఎద్దడి ప్రారంభమైంది. మున్సిపాలిటీ వారు నీటి సరఫరాను ఉదయం 4-30 నుంచి 11 గంటలవరకూ సాయంత్రం 2-30 నుంచి రాత్రి 10 వరకూ అందజేస్తున్నారు. కాని ఈ సమయంలోకూడా నీటిధార సన్నగా వస్తున్నది. పోతే వీధి పంపులవద్ద నీటికోసం పడతులు పడి గాపులుగా కూర్చునే దృశ్యాలు అనేకంగా కానవస్తున్నాయి.

క్రొత్తగా మున్సిపాలిటీ బందరు రోడ్డుమీద నిర్మించిన నీటి టాంకులు పూర్తి అయినా ఇంకా అందులోకి నీరుమాత్రం రాలేదు.

విజయవాడ పట్టణంలో ఎండలు కూడా వారంరోజులుగా జాగాకాస్తున్నాయి.

—

పశ్చిమ బెంగాల్ ప్రాథమికోపాధ్యాయులు

వేతనాలలో రు. 8 హెచ్చింపు

కలకత్తా, మార్చి 22

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్రంలోని ప్రాథమిక ఉపాధ్యాయులందరికి వేతనంలో రు. 8 కరువు భత్యంలో రు. 5 హెచ్చింపు చేయనిర్ణయించినది. ఈ నిర్ణయం వెంటనే అమలులోనికి రాగలదు.

—...

'కాంగోలో సమితికృషికి ఎక్కడనుండిబలంలేదు'

శ్రీ రాజేశ్వర దయాళ్ అభిప్రాయం

న్యూయార్క్, మార్చి 22

కాంగోలో ఐక్యరాజ్య సమితి కృషికి నైతికంగాను, రాజనీతి దృష్ట్యాను, రాజకీయంగాను కూడా తగిన బలంలేదని పరికరాలు తదితర సహాయాల లోపంకన్న యీ లోపం ఎక్కువగా ఉందనీ ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి కాంగో ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ తెలిపారు.

నిన్న ఆయన గౌరవార్థం సమితి విలేఖరుల సంఘం విందు చేసింది.

ఇటువంటి కృషికి కనీసం ఆ కృషిని ఏర్పాటు చేసిన రాజ్యాల బలమైనా ఉండాల్సింది అని ఆయన అన్నారు.

శ్రీ దయాళ్ కాంగో సంప్రదింపులకై ఇక్కడికి వచ్చారు.

— —

"బృహస్పతి" పరిశీలనలకు బ్రిటన్‌లో సన్నాహాలు

లండన్, మార్చి 22

బ్రిటన్‌లో ఇప్పుడు మూడు అమెచ్యూర్ రేడియో పరిశీలనల కేంద్రాలున్నాయి. ఆటస్థలాలలోకి తీసుకు వెళ్ళడానికి వీలయిన రేడియో టెలిస్కోప్‌ను కొంతమంది ఉత్సాహపరులు తయారుచేశారు. "బృహస్పతి" గ్రహంనుంచి వచ్చే ప్రసారాలను పరిశీలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ జట్టులో అధ్యాపకులూ, టెలిగ్రాఫ్ పిల్లలవంటి వారు చాలామంది ఉన్నారు. సొంతంగా టెలిస్కోప్‌ను తయారు చేసుకున్నారు. భూమి మొదటి ఉపగ్రహాల పరిశీలనలను పూర్తిచేశారు. ఆపరిశీలనలను త్వరలో గ్రంథంగా ప్రచురించనున్నారు.



హైదరాబాద్ జిల్లా పంచాయత్‌రాజ్ ప్రథమ సమ్మేళనాన్ని ప్రణాళికా మంత్రి పిడతల రంగారెడ్డి మార్చి 21 న ప్రారంభించేసిన దృశ్యం.

స్థానికవార్తలు

ఉస్మాన్‌గంజ్ ఖదీం తోపు బాలాలో 24వ తేది గురువారము ఉదయము 10 గంటలకు డోలాగర్ నారాయణరావు ఇంటిలో శ్రీరామ పట్టాభిషేకము మహావైభవముగా జరుగును.

చికడ్పల్లిలోని శ్రీనివాసపురమందలి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ సీతారామస్వామివారి కళ్యాణం మహోత్సవము యీనెల 25వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు మహావైభవముగా జరుగుతుంది.

—

నేడే నగరమునకు శ్రీ దేశ్‌ముఖ్ ఆగమనం

హైద్రాబాద్, మార్చి 22

కేంద్ర వ్యవసాయమంత్రి మరియు అఖిలభారత వెనకబడిన తరగతుల సమాఖ్య అధ్యక్షులగు శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ బహుజన ప్రింటింగ్ ప్రెస్ నారంభించుటకు, బహుజన పత్రికల వార్షిక ఉత్సవాలందు పాల్గొనుటకు యీనెల 23న హైదరాబాదుకు రాగలరు. ఉత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

అఖిలభారత వెనకబడిన తరగతుల సమాఖ్య సర్వసభ్య, కార్యనిర్వాహక వర్గ సమావేశములు కూడ 23న మధ్యాహ్నము శ్రీ దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరుగును.

సాయంత్రము 3 గంటలకు సర్వసభ్య సమావేశములో శ్రీ దేశ్‌ముఖ్ ఉపన్యసిస్తారు. ఈ సమావేశములన్నియు ఖైరతాబాద్ నివాసగృహంలో నిర్వహింపబడుచు.

...—

వాహనాలకు రోడ్డు మూసివేత

హైద్రాబాదు, మార్చి 22

నిజామాబాదు- బోధన్ రోడ్డుపై 16/5 నుంచి 20/0 మైలు వరకు సిమెంటు కాంక్రీటు జేసే పని జరుగుతున్నందున, 20-3-61 నుండి 30-6-61 వరకు అన్నిరకాల బండ్ల రాకపోకలకు యీ రోడ్డు మూసివేయటమయింది. దీనికి ప్రత్యామ్నాయ మార్గం మోస్రా- వార్నిరోడ్డు.

—

'చూడదగిన సుందర ప్రదేశాలు'

హైద్రాబాదు, మార్చి 22

బొంబాయిలో "చూడదగినసుందర ప్రదేశాలు" అనే యాత్రిక ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేయబడింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పాల్గొంటూ వుంది. రాష్ట్రంలో ఆకర్షకమయిన ప్రదేశాలను వెల్లడించే ఒకచక్కని చిన్న పెవిలియన్‌ను మన సమాచారశాఖ నిర్వహిస్తోంది. దీన్ని ఎంతో అందంగానూ, ఉత్తమ మయినదిగానూ రూపొందించారని చెబితే అతిశయోక్తికాబోదు. ముఖద్వారంలో ఇనుముతో తయారుచేసిన చార్‌మినార్, కొయ్యతో చేసిన గోల్కొండ ఖిల్లా నైపుణ్యంతో అమర్చబడినై. యాత్రికుల నాకర్షించే పెక్కుఫొటోలతో పాటు వన్యమృగాలజీవితాన్ని తెలిపే చిత్రాలు కూడా ప్రదర్శింపబడినాయి. ముఖ్యముగా అడవిదున్నపోతు, పులిపోట్లాడే దృశ్యం ఒకటి ప్రదర్శన తిలకించేవారి మన్ననలు పొందింది.

చేతిపనితో తయారుచేసిన ఆంధ్రప్రదేశ్ వస్తువులు బాగా అమ్ముడుపోతున్నాయి కొండపల్లి బొమ్మలకు ఆటవస్తువులకు మంచి గిరాకీగా వుంది. ఇప్పటికి 50000 మందికి పైగా యీ రాష్ట్ర విభాగాన్ని దర్శించారు. ప్రదర్శన ఏప్రిల్ మధ్యవరకూ వుంటుంది.

—...

సమితి కార్యదర్శిగా ఆఫ్రికా లేక ఆసియా ప్రతినిధి

సోవియట్ ప్రతిపాదన

న్యూయార్కు, మార్చి 22

ఆఫ్రికా లేక ఆసియా తటస్థ దేశానికి చెందిన ప్రతినిధిని సమితి ప్రధాన కార్యదర్శిగా హామర్షెల్డు స్థానే నియమించిన ఐక్యరాజ్యసమితి సెక్రెటేరియట్ పునర్నిర్మాణానికి సోవియట్ రష్యా పట్టుబట్టదని తెలుస్తున్నది.

నిమ్మపల్లివద్ద మూలవాగు ప్రాజెక్టు

సత్వర నిర్మాణానికై అభ్యర్థన

కరీంనగర్, మార్చి 22

సిరిసిల్ల తాలూకాలో మూలవాగుపై నిమ్మపల్లిగ్రామమువద్ద ప్రాజెక్టు నిర్మాణము జరుగాలని చిరకాలముగా ఆందోళన జరుగుతూవచ్చింది. ప్రభుత్వము ఈప్రాజెక్టును మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చింది గత రెండు సంవత్సరాలనుండి నిమ్మపల్లి వద్ద ఈ వాగుపై సర్వేజరిపింది. దాదాపు 10 లక్షల వ్యయముతో 3,4 వేల ఎకరాల భూమినిఆదనముగా వరిసేద్యముకోసం తేవచ్చునని అంచనాలు వేయబడ్డాయి.

మార్చి 15వతేదీ నాడు నిమ్మపల్లి గ్రామములో యీ ప్రాజెక్టు మహాసభ జరిగినప్పుడు 7, 8 గ్రామాలకు చెందిన 250మంది రైతు కూలీల ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ సి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ గోవిందరావు (బావుసాయిపేట) శ్రీ హన్మంతరావుగారు (లోన్‌రావుపేట) శ్రీ పి. రాములు (వట్టమల్ల) తదితరులు ఉపన్యసించారు. ప్రత్యేక ఆహ్వానముపై వచ్చిన శ్రీ సి. హెచ్. రాజేశ్వర్‌రావు (ఎం. ఎల్. ఎ) ప్రాజెక్టుయొక్కప్రాముఖ్యమును వివరించారు. ఈ ప్రాంతములోని రైతు కూలీలంతా ఐక్యాందోళన సాగిస్తూ తమప్రాజెక్టును తొందరలోనే ప్రారంభించేట్లు చూడవచ్చునన్నారు. ఈ ప్రాజెక్టు కమిటీవారు తమ న్యాయసమ్మతమైన కోరికను ప్రభుత్వదృష్టికి తేవాలని వివరించారు.

సాయంత్రం బహిరంగసభజరిగింది. దాదాపు 2వేల మంది ప్రజలు పాల్గొన్నారు. సభకు శ్రీ సి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ సి. హెచ్. రాజేశ్వర్‌రావు నీటి పారుదల సమస్యలపై వివరించారు. ప్రాజెక్టును సత్వరమే ప్రారంభించాలని చెప్పారు. సభలో ప్రభుత్వానికి సమర్పించుకోవలసిన మెమొరాండము ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగింది. సభ తరువాత శ్రీ వనం కిష్టయ్య దళం వారిచే "పల్నాటియుద్ధం" అను బుర్రకథ చెప్పబడింది. ఆతెల్లవారే శ్రీసూపరింటెండింగు ఇంజనీరు ప్రాజెక్టు పరిశీలనకొరకై రాగా కమిటీ సభ్యులు వారిని దర్శించి మెమొరాండమును సమర్పించుకున్నారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలులు

న్యూఢిల్లీలో మార్చి 24 నుంచి 27వరకూ అధ్యక్షుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 22

న్యూఢిల్లీలోని విజ్ఞాన భవనంలో మార్చి 24 నుంచి 27 వరకూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలుల అధ్యక్షుల ఏడవ వార్షిక సమావేశం జరుగుతుంది. భారత ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆ సమావేశం ప్రారంభిస్తారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలోని కేంద్ర రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలు, గ్రాంట్ల నియమావళి సంఘము రూపొందించిన పద్ధతులు సూత్రాలు, సంక్షేమవిస్తరణ ప్రాజెక్టుల పథకం అమలు మొదలయిన విషయాలను గురించి యీ సమావేశంలో చర్చిస్తారు.

—

కాయధాన్యాలు

హైద్రాబాదు, మార్చి 22

రాష్ట్రంలో 1960 డిసెంబరు చివరకు కాయధాన్యాల క్రింద వున్న భూమి విస్తీర్ణం 231200 ఎకరాలని అంచనా. నిరుటివిస్తీర్ణం 2882.0 ఎకరాలు. నిరుటిమీద యీయేటి విస్తీర్ణం 1 శాతం యెక్కువ.

శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరులు, కృష్ణా, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగరం, ఆదిలాబాదు, జిల్లాలలో నిరుటికంటె ఎక్కువ విస్తీర్ణంలోనూ, గుంటూరు, హైద్రాబాదు, మెదక్, మహబూబు నగరం, నల్గొండ జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతా జిల్లాలలో అదే విస్తీర్ణంలోనూ పండించబడుతున్నది. కడప జిల్లాలో పండించే విస్తీర్ణం నామమాత్రం.

మొత్తంమీద పంటపరిస్థితి సంతృప్తికరంగా వుంది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్ గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 22

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	56-00 59-00
గర్కులు	51-00 53-00
పాలకుర్కులు	55-00 56-50
24 నంబర్లు	60-00 62-50
బంగారుతీగెలు	67-50 71-00
గుజ్జలు	58 00 59-00
గొట్టెయ్యం	49-00 51-00
కుసుమయ్యం	58-00 60-00
దొడ్డయ్యం	52-50 54-00
వెంబర్లు కొ॥	56-00 58-00
పాంబర్లు	67-00 70-50
కొత్తపాంబర్లు	65-00 66-00
మాళలు	30-00 41-00
వరంగల్ సాం. పా॥	74-50 75-00
బన్సి గోధుమలు	56-00 61-00
కుసుమలు	55-00 57-50
కందులు పెద్దవి	41-50 48-00
కందులు చిన్నవి	37-50 39-00
మినుములు	52-00 54-00
పెసలు	46-00 47-25
బెల్లం కొ॥	31-00 38-00
పెసళ్ళు కొ॥	53-00 56-00
తె- జొన్నలు	38-00 41-00
ప- జొన్నలు	32-50 35-00
మిరపకాయలు	90-00 130-00
పసుపు	91-00 92-00
ఉల్లిగడ్డ కొ॥	8-00 16-00
చింతపండు కొ॥	60-00 76-00
నల్ల వులువలు	31-50 32-00
తెల్లనువ్వులు	135-00 152-00
వద్దలు	41-50 43-00
పెద్ద కందిపప్పు	56-00 57-00
చిన్న కందిపప్పు	51-00 52-00
పెసరపప్పు	58-00 59-00
పెసరపప్పు	75-00 76-00
మినుపపప్పు	73-00 74-00
ఆముదాలు	62-00 63-50
లంకపిండి	44-00 45-00
ఇలాబిదాన చి॥ 15	78-00 80-00
యెర్రనువ్వులు	115-00 120-00
యెర్ర జొన్నలు	52-00 53-00
అల్లం	45-00 60-00
యెల్లిగడ్డ	39-00 62-00
పల్కునూనె	237-00
ధనియాలు	89-00 92-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

మంత్రి వర్గంలో కాకినాడ ప్రాంత ప్రాతినిధ్యం

ముఖ్యమంత్రి తదితరులకు అభ్యర్థన

కాకినాడ, మార్చి 22

తూర్పు గోదావరి జిల్లా ప్రయోజనాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గములో కాకినాడకు ప్రాతినిధ్యము ఉంచాలని కోరుతూ స్థానికంగా ఉన్న అన్ని సంస్థలూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. పళ్ళం రాజులకు తంతులు పంపారు.

మంత్రి వర్గములోకి మళ్ళీ శ్రీ పళ్ళం రాజునే తీసుకోవాలని లేదా కాకినాడ నుండి మరొక సమర్థుని ఎన్నుకోవాల్సిందనీ ఆ లేఖలిగ్రాములలో కోరబడింది. ఈ విషయములో నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం హైదరాబాద్ బయలు దేరింది.

సహాయార్థ ప్రదర్శనము

శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్
లింగంపల్లి - హైద్రాబాద్.

సతీనలఏస్ (కన్నడం)

తారాగణం: పండరీబాయి, రాజకుమార్ తదితరులు.

26 మార్చి 1961 తేదీన
ఉదయం 9-15 గం॥ ప్రారంభము.

దిల

నగర వార్తలు

సికింద్రాబాదు నూలు, రంగుల వర్తకుల సంఘం

సికింద్రాబాదు నూలు, రంగుల వర్తకుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ నెల 19న జరిగిన సమావేశములో శ్రీ కె. నర్సింగుబాన్ అధ్యక్షుడుగా ఎన్నికజరుపబడి యీరిగువవారు ఎన్నికైరు; అధ్యక్షులు: కైలాస నాగేంద్రరావు, కార్యదర్శి: అవ్వారు వెంకటేశ్వర్లు, కోశాధికారి: కె. నర్సింగుబాన్, సభ్యులు: దెబ్బడి కనకయ్య, అడ్డగట్ల నరసయ్య, అన్నారపు వెంకటనరసయ్య, కొత్త పెంటయ్య, కైలాస నరసయ్య, సామల వెంకటయ్య.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు మార్చి 22

ప్రారంభం	33-19
ముగింపు	33-20

గోల్డెన్ ఛాన్స్

తారీకు 26-3-61 ఆదివారం ఉదయం 10 గం॥ నుండి హైదరాబాదు శాఖలదు. మాదాబుగంజి పాటకు ప్రక్కన సముద్రాల రామయ్య ప్రక్కన ఇంటి నెంబరు 15-9-82 గల 2 మంజిల్ పొత్త మరియు రెండు మడి గెలు గలవి- కబ్జాతోను ఇవ్వగలము.

గుడ్‌విల్ ప్రాపర్టి అక్షనరు జాంబాగు, రిజిష్టర్ నెంబరు 337.

రాకపోకలు

ఆహార, వ్యవసాయ, కార్మికశాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, మార్చి 24న మధ్యాహ్నం 2గంటలకు బయలుదేరి తెనాలి వెడతారు. అక్కడినుండి తాడికొండ. పరిమి పర్యటించి 26వ తేదీ ఉదయం 2-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

విజయవాడలో నీటి ఎద్దడి

శాసనసభలో వాయిదాతీర్మాన ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 22

విజయవాడలో నీటి కొరతపై చర్చించాలంటూ శ్రీయుతులు పి. బాబయ్య, ఎ. విశ్వేశ్వర్రావులు నిన్న శాసనసభలో ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానముపై చర్చకు సభాపతి శ్రీ కాళేశ్వరరావు మార్చి 25వ తేదీని నిర్ణయించారు.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాద్, మార్చి 22

బంగారం	142 00
అశోక్ చీపులు	142-25
సవరన్	94-50
వెండి 100 తు.	239-50
చిల్లర	2-44

చౌటుప్పల పంచాయతి సమితి

20లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాల తలంపు (మా విలేఖరి)

నల్గొండ, మార్చి 22

నల్లగొండ జిల్లా చౌటుప్పలపంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ గుమ్మి అనంతరెడ్డి ప్రతిభావిలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ పంచాయతిసమితిమూడవ ప్రణాళికలో అభివృద్ధి కార్యక్రమాల ముసాయిదాను సిద్ధ పరిచినట్లు అందు నిమిత్తం 20 లక్షలరూపాయలవ్యయం నిర్దేశింపబడినట్లు ఆయన పేర్కొన్నారు.

సమితిలో మూడవ ప్రణాళిక కార్యక్రమం వ్యవసాయాభివృద్ధి, పశుగణాభివృద్ధి, చిన్న నీటివనరులు, సహకార సంఘాలు, మరియు గ్రామ పరిశ్రమల అభివృద్ధి, ప్రాథమికవిద్య, గ్రామాలకు నీటి సరఫరా, రహదారులు, మరియు ఇతరములయిన అనేక గ్రామ ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడునన్నారు.

ఈ పంచాయతి సమితి ప్రాంతములోని ప్రజలు చాలా శాతం వ్యవసాయముపైఆధారపడియున్నారుకావున మూడవ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తిని పెంపొందించేందుకు అధికప్రాధాన్యం ఇవ్వబడినదన్నారు. 4.19 లక్షల రూపాయల వ్యయం వ్యవసాయాభివృద్ధికి కేటాయింపబడిన వన్నారు ఈ వ్యయంలో 225 డెమాన్‌స్ట్రేషన్ కమ్ ప్రైమరీ సీడ్ ఫారమ్స్ 20 అభివృద్ధికర వ్యవసాయ పనిముట్ల పంపిణీ కేంద్రాలు, పచ్చి ఎరువులు, రసాయనిక ఎరువులు, వ్యవసాయభావుల త్రవ్వకం, ఆయిల్ ఇంజనులకు బుగాలు ఇచ్చుట చేరియున్నవి మూడవ ప్రణాళిక కాలములో భూసార సంరక్షణ వరద కట్టలు వేయుట కొరకు 500 ఎకరాల భూమి ఉద్దేశింపబడినది. ఇందునిమిత్తం (00.25) లక్షల రూ॥ వ్యయం కాగలవన్నారు. చౌటుప్పల పంచాయతి సమితి అధ్యక్షులు ఈ ప్రాంతములో వ్యవసాయ సదుపాయాలు కొరతగా యున్నవని అందుకొరకు మూడవ ప్రణాళికా కాలంలో చిన్ననీటివనరుల అభివృద్ధికొరకు 4.95 లక్షల రూపాయల వ్యయం నిర్దేశించబడినదని శ్రీ అనంతరెడ్డి తెలిపినారు.

పశుగణాభివృద్ధి కార్యక్రమంక్రింద చౌటుప్పలలో 12 వేల రూపాయల అంచనాతో ఒక పశు వైద్యశాల భవనం మరియు పశుశాలలు నిర్మించుటకును ప్రైవేటు కోళ్ళ పెంపకంతో త్రిములను ప్రోత్సహింపబడిన వన్నారు. 30 వేల రూపాయల విలువ గల వేరొక భవనాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొరకు ఒక భవనం చౌటుప్పలలో నిర్మింపబడునని. ఇది బ్లాక్ ప్రజల అందరికి వైద్య సదుపాయాలు అందచేయగలధన్నారు. 30 వేల రూపాయల వ్యయంతో 8 కమ్యూనిటీ భవనాల నిర్మాణం వివిధ గ్రామాలలో జరుపుటకు నిర్ణయింపబడినదన్నారు.

58-59 లో సినిమాల్లో పొగ త్రాగిన నేరానికి లక్షన్నర మందికిపైగా శిక్షవిధింపు

--మండలి ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, మార్చి 22

నిన్న విధాన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర మండలి సినిమా థియేటర్లలో ధూమపానం చేసిన నేరానికి 1958-1959 సంవత్సరాలలో 162,194 కేసులు పెట్టబడ్డాయని, ఈ రెండేండ్లలో సినిమా థియేటర్లలో పొగత్రాగారన్న ఆరోపణపై 154,172 మంది శిక్షాపాత్రులయ్యారని రాష్ట్ర హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు శ్రీ పి. వి. రమణకు తెలియచేశారు.

శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య అడిగినప్రశ్నకు ముఖ్యమంత్రికి బదులు ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పిన జవాబులో నంద్యాలలో మంచినీటి సరఫరాపథకం 1951 లో ప్రారంభించబడినది అది 1967 మార్చి - ఖరుసాటికి పూర్తికాగలదని పథకం యొక్క పనితృప్తికరంగాను ప్రోత్సాహకరంగానున్నదనివ్యక్తం చేశారు.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ నిర్వహణ వ్యవహారాల్లో పర్యవేక్షణ అవసరతవకలను పరిశీలించేందుకు యే ఉన్నత అధికార సంఘంనియమించేప్రతిపాదనలేదని శ్రీ నారాయణరెడ్డి ప్రశ్నకు ప్రణాళికల మంత్రి జవాబు చెప్పారు.

రాజకీయ బాధితులకు భూములను మంజూరుచేసే విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఆర్డర్ల కాపీని ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి సభకందచేశారు.

చిన్న రేవుల అభివృద్ధి పథకము క్రింద తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో కాకినాడ, మచిలీపట్టణం, కృష్ణపట్టణం రేవులు అభివృద్ధి చేసే అవకాశ మున్నదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ ఎ. రామారావు ప్రశ్నకు జవాబు చెప్పారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, మాధ్యాహ్నిక భోజన వసతులు విద్యార్థులకు కల్పించే పథకమునకు సంబంధించిన ప్రశ్నకు చెప్పిన సమాధానములో ప్రభుత్వం దీనిని ప్రవేశ పెట్టుటకు ప్రయత్నిస్తుంది. రాష్ట్రంలోని వివిధ పురపాలక సంఘాల ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న విద్యా సంస్థలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మున్సిపల్ నిధులనుంచి యీ యేర్పాట్లు చేయడానికి సాధ్యమేటాయించబడుతుందని యీ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం యీ పథకము నిర్వహించుటకయ్యే సొమ్ము లో సగము మొత్తము గ్రాంటు రూపంలో మంజూరు చేస్తుందని, నిర్బంధ ప్రాథమిక విద్య పథకం అమలు పరుస్తున్న అన్నిచోట్లకు కూడ యీ అవకాశం లభించేటట్లు చూడబడుతుందన్నారు రాజమండ్రిలోని ఎస్. ఆర్. సిటీ హైస్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సవరించబడ్డ జీతాల స్కేళ్ళ ప్రకారం వేతనాలుయివ్వని పక్షంలో చర్యతీసుకొనుటకు వీలుగా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరుకు ఉత్తర్వులివ్వబడ్డాయని విద్యామంత్రి మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

వ్యవసాయ శాస్త్రంలో విద్యాబోధ చేయు విద్యా సంస్థలు రాష్ట్రంలో 14 వున్నాయని శ్రీ రఘోత్తం రెడ్డి ప్రశ్నకు మంత్రి శ్రీ పట్టాభి రామారావు జవాబు చెప్పారు.

ప్రణాళికా సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి శ్రీ వెంకయ్యకు చెప్పిన సమాధానంలో గుంటూరు జిల్లాలోని పెద నందిపాడు, నాగులపాడు, పంచాయతీ బోర్డుకు కలిపే విషయంలో దాఖల్ చేసిన రిట్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి లభించిందన్నారు. పెదనందిపాడు పంచాయతీని పునర్విభజించి ప్రత్యేకంగా నాగులపాడుకు పంచాయతీ బోర్డుకు ఏర్పాటు చేయుటకు స్థానిక స్వపరిపాలనాశాఖ డైరెక్టరుకు ఉత్తర్వులివ్వబడ్డాయని ఆయన వివరించారు. రాష్ట్ర సహకార, దేవాదాయధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి శ్రీ పి. వి. రమణకు చెప్పిన జవాబులో అనకాపల్లి తాలూకా సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ అనకాపల్లి చెరుకు ఉత్పత్తిదార్ల సహకార సంస్థకు నిర్వహణను గురించి ఒక నివేదిక పంపారన్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ అందచేసిన నివేదిక దృష్ట్యా భాగస్తులతో కూడిన ఆ సంస్థ సర్వస్వతంత్ర ప్రతిపత్తిని కలిగి వున్నదని సొసైటీ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని, దాని భాగస్తులు, పరపతిదార్ల శ్రేయస్సు దృష్ట్యా డిప్యూటీ రిజిస్ట్రార్ అందచేసిన నివేదిక ప్రతిని సభముందు వుంచలేదని యీ వ్యవహారంలో రిజిస్ట్రార్ తగు చర్య తీసుకొంటున్నారని మంత్రి శ్రీచంద్రమౌళి చెప్పారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, 1959నవంబరు 1వ తేదిన రోడ్డుట్రాన్సుపోర్టు కార్పొరేషను డివిజనల్ పద్ధతిన అమలు పరచటం జరిగిందని 1959 నవంబరు 1వ తేదీకి ముందు డివిజన్‌లకు సంబంధించిన ఖర్చుల వివరాలు అందుబాటులో లేవని మక్తుం మొహియుద్దీన్‌కు చెప్పారు.

ఉమ్మడి వ్యవస్థకు చెందిన తరుగుదల నిధికి చెందిన ఖర్చులను మినహాయించి సంస్థ నిర్వహణకై 1958 ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1959 మార్చి 31వ తేదీవరకు రూ. 2,21,81,023లు 1958-59, 1959-60 లకు వరుసగా రూ. 1,58,66,758 రూ. 1,59,81,410 ఖర్చు అయిందన్నారు.

డివిజనల్ పద్ధతిలో సంస్థ రూపొందకముందు ఆ తర్వాత పెట్టిన ఖర్చుకు సంబంధించిన వివరాలను పేర్కొంటూ మంత్రి శ్రీ పట్టాభి రామారావు యిచ్చిన జవాబులో యిలాచెప్పారు.

1959 జూన్ 30 వ తేదికి రూ.4,14,66,00 1959 సెప్టెంబర్ 30 కి రూ. 431720 లు అదే సంవత్సరం డిశంబర్ 31 నాటికి రూ. 4,29,093 లు, 1960 మార్చి 30 నాటికి రూ. 4,43,229 లు అని చెప్పి 1960-61 లో సవరించబడ్డ బడ్జెట్ అంచనాను, 1961-62 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించిందని ప్రతిపాదనలలో వార్షికంగా తరుగుదల నిధి నుంచి 5 శాతం ఖర్చుపెట్టుటకు నిశ్చయించబడిందని ఆయన చెప్పారు.

గ్రామీణ విశ్వ విద్యాలయాలను నెలకొల్పే విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానం యింకా దేశంలో వెల్లడికాలేదని యీ సందర్భంలో భారత ప్రభుత్వం నిర్ణయం బహిర్గతమైన తర్వాత యిక్కడ ఒక గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయబడుతుందనేది తెలిసిందేనని దీనిని ఏర్పాటు చేయడానికి వీలుగా చట్టం రూపొందించబడుతుందని ప్రణాళికల మంత్రి శ్రీ పి.రంగారెడ్డి ప్రకటించారు.

రాష్ట్ర శాసనమండలిలో నిన్న 1961 సంవత్సరపు (ఆంధ్రప్రాంతపు) రాష్ట్ర కౌల్దారి (సవరణ) బిల్లు, తెలంగాణా ప్రాంతపుజాగీర్లు (కలుపుకునే) రిగ్యులేషన్ (సవరణ)బిల్లు 1961 సంవత్సరపుది ఆమోదించబడ్డాయి. వీటిపై సభ్యులు ఆమోదం తెలుపుటకై యీ అంశంగురించి శాసనసభలో జరిగిన చర్చను మార్చి 28 సాయంత్రం 4గంటలవరకు వాయిదా వేసినట్లు తెలుస్తుంది.

విధాన మండలి నిన్నటి సమావేశానికి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షస్థానంలో వున్నారు. ఈ రెండు బిల్లులను ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి సభలో ప్రతిపాదించారు.

శ్రీ అనంతరెడ్డి విద్యాభివృద్ధిని గూర్చి ప్రసంగిస్తూ నిరక్షరాస్యతా నిర్మూలనకు తగు పరిస్థితి కల్పించబడునని అందు నిమిత్తం నూతన పాఠశాలలు నెలకొల్పడం సాధారణ పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా మార్చుటయు మరియు వయోజన విద్యా తరగతులు ప్రారంభింపబడినవన్నారు. ప్రతి గ్రామంలో కూడా పాఠశాల ఉండేట్లుగా విద్యాకార్యక్రమం రూపొందించబడునన్నారు.

సాంఘిక విద్యా కార్యక్రమములో 50 వ యోజన విద్యా పాఠశాలలు ముఖ్యముగా స్త్రీలకై నిర్వహింపబడే అవకాశం ఉన్నట్లుగా ఆయన అభిప్రాయ పడినారు.

సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించే దృష్టితో 65 వేల రూపాయల వ్యయంతో సహకార వ్యవసాయ క్షేత్రాలు నిర్వహింపబడుటకు ఉద్దేశింప బడినవన్నారు.

గ్రామపరిశ్రమల అభివృద్ధినిమిత్తం బొమ్మలు చేయు శిక్షణా కేంద్రము మరియు గ్రామీణకళాకారుల శిక్షణా కేంద్రం మూడవ ప్రణాళికలో 1.22 లక్షల రూ॥ తో ఒక పథకం అమలు పరచబడునన్నారు.

బ్లాకు మూడవ ప్రణాళిక కార్యక్రమంసమితి పంచాయతీ అధ్యక్షుల సలహాలపైననే రూపొందించ బడినదని అన్నారు. పంచాయతి కమిటీలు, సహకార సంఘాలు, గ్రామస్థాయిలో బ్లాకు కార్యక్రమం కొనసాగించ గలవనే అభిప్రాయము వ్యక్తముచేశారు. మూడవ ప్రణాళికలో బ్లాక్ ప్రజల ఆర్థిక సాయి పెంపొందించటానికి మార్గగామి కాగలదనే ఆశాభావాన్ని వ్యక్త పరచారు.

ఎక్సైజు పన్నుల్లో అమ్మకం పన్నును కలపాలి

ప్రభుత్వానికి శ్రీ పి. ఎల్. భండారీ సూచన

హైదరాబాద్, మార్చి 22

అమ్మకపు పన్నును, కేంద్ర ప్రభుత్వపు అదనపు ఎక్సైజు పన్నులలో సంలీనముచేస్తే వ్యాపారస్తులకు కొంత అసౌకర్యము తప్పడమే గాకుండా ప్రభుత్వము ఆదాయము గూడా పెరుగ గలదని ఆంధ్రప్రదేశ్ చేంబర్ ఆఫ్ కామర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి ఎల్. భండారి నేడిక్కడ సూచించారు.

ఈ సంఘము 44వ వార్షికోత్సవ సందర్భముగా ఏర్పాటైన విందుకు అతిథులను ఆహ్వానిస్తూ ఆయన పై సూచనను చేశారు.

బట్టలు, పొగాకు, పంచదార పరిశ్రమల విషయములో ఈపద్ధతి అమలులో వున్నదని ఈ వస్తువులకు సంబంధించినతరకు ఈ విధానమువల్ల ప్రభుత్వానికి ఎంతగానో లాభించిందని ఆయన వివరించారు.

"పన్నుల ద్వారా వసూలైన మొత్తాలను కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పంచుకునే విషయములో దేశమంతటా ఒకేవిధానాన్నవలంబించడంలో పెద్ద ఇబ్బందేమీ ఉండదు. సాధారణముగా ఈ పంపిణీ జనాభా ప్రాతిపదికగా జరుగుతున్నది కనుక 360 లక్షల జనాభాగల ఆంధ్రప్రదేశ్‌కు విశేషముగా లాభించగలదు" అని శ్రీ భండారీ పేర్కొన్నారు.

రాష్ట్రమూడవ ప్రణాళికను ప్రస్తావించి, మన రాష్ట్రానికి కేటాయించిన మొత్తము తమకెంతో ఆశ్చర్యము కలిగించిందని, ప్రణాళికా సంఘము వీలున్నప్పుడు రాష్ట్రములో పరిశ్రమల స్థాపనకై ఎక్కువ మొత్తాలను కేటాయించాలన్నారు. మూడవ ప్రణాళికను విజయవంతము చేయడానికి తామంతా ప్రభుత్వముతో అన్ని విధాల సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ విందుకు హాజరైన వారిలో ముఖ్యమంత్రి కూడా వున్నారు.

నూతన పాలకవర్గం ఎన్నిక

44వ వార్షికసమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్యపరిశ్రమల మండలుల సమాఖ్య పాలకవర్గానికి జరిగిన ఎన్నికలలో శ్రీ మాచర్ల రామారావు అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ జైచంద్ లోహాడే ఎన్నికైనారు. శ్రీయుతులు కె. సి. మెహతా, టి.ఎల్. కపాడియా సి.ఎస్. శ్యాబ్జీ, కె.ఆర్. పట్టాభిరాం, ఎస్.వి. నాయక్, వి. కె. నాయక్, డి.హెచ్. కాజి, ఎ ఎస్.రాజగోపాల్ యంజి లక్ష్మీనరసు, హుకుంచంద్, దీనదయాల్ ఆర్.ఎం. త్రివేది, ఆర్. అమలోక్ చంద్, బంకత్‌లాల్ బద్రులాలు సభ్యులుగా ఎన్నికైనారు.

సంఘ ఉపాధ్యక్షపదవులకు, సభ్యత్వములకు కోఆప్టుచేసుకొనే అధికారం పాలకవర్గానికి సమావేశంలో యివ్వబడింది.

ఉత్పత్తి లైసెన్సులు విరివిగా మంజూరు చేయాలి

రాష్ట్ర వాణిజ్య మండలుల సంస్థ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 22

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందని రాష్ట్రం వాణిజ్య మండలుల సంస్థ తన 44 వ వార్షిక సమావేశంలో కోరింది.

పారిశ్రామిక వేత్తలకు వస్తూత్పత్తి చేయడానికి వీలుగా ఉత్పత్తి లైసెన్సులు విరివిగా మంజూరుచేసి రాష్ట్రములో పరిశ్రమలు నెలకొల్పడానికి తోడ్పడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానం చేయబడింది.

కేంద్రముచే స్థాపింపబడు పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ అధికం నెలకొల్పబడాలని, ఆ పరిశ్రమలకు కావలసిన ఖనిజ సంపత్తిని అన్వేషించుటకు తగు చర్యలుకూడ తీసుకోవాలని ఆ తీర్మానంలో కోరబడింది. కేంద్ర ప్రభుత్వ 1961-62 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనపట్ల తన హర్షాన్ని తెలుపుతూ పరిశ్రమల అభివృద్ధికై మంజూరు చేస్తున్న రిబేట్లను తగ్గించకుండా వుండవలసినదని వాణిజ్య మండలుల ఫెడరేషన్ అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

భూకమతాల నిర్ణయానికై ఆందోళన

బిహార్ శాసనసభభవనంముందు ప్రదర్శనలు

పాట్నా, మార్చి 22

భూకమతాల గరిష్టపరిమితిని ఎట్టి ఆలస్యంలేకుండా నిర్ణయించాలని ఇందుకుగాను శాసనంచేయాలని ప్రభుత్వాన్నికోరుతూ నేటి మధ్యాహ్నం బిహార్ శాసనసభముందు దాదాపు పదివేలరైతులు ప్రదర్శనలుజరిపారు. వీరు కమ్యూనిస్టుల నాయకత్వంలో ఈప్రదర్శనల జరిపారు. రాష్ట్రపు వివిధ ప్రాంతాలనుండి వచ్చి ఈరైతు ప్రతినిధులు గాంధీ మైదాన్ లో పోగయి అక్కడినుండి ఊరేగింపు రూపంగా బిహార్ శాసనసభ భవనం ముందుకు వెళ్ళారు. ఐదుగురుసభ్యులు గల కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసుకొని భూమి నాణ్యతనుబట్టి 15నుండి 45 ఎకరాలలోపు కుటుంబకమతాన్ని నిర్ణయించాలని వీరునినాదాలుచేశారు.

భూమి సెస్సు, స్థానికసెస్సు రేటు

12నుండి 31 నయాపైసలకు పెంచుతూ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, మార్చి 22

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులోవున్న జిల్లాబోర్డుల చట్టాలలో విధించిన భూమిసెస్సు, స్థానిక సెస్సు రేటును 12 నయాపైసలనుంచి 31 నయాపైసలవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచ నిశ్చయించినది.

ఈబోర్డులచట్టాలలోను, ఇంకా ఇరుప్రాంతాలకుచెందిన గ్రామపంచాయతీ చట్టాలలోను తదనుగుణంగా తగుమార్పులు చేసేందుకు నేడు అసాధారణ గజెటులో ఒకబిల్లు ప్రచురింపబడినది.

జిల్లాపరిషత్తులకు, పంచాయతీసమితులకు అనేక అభివృద్ధికర సంక్షేమ కార్యకలాపాలను కైవసంచేయటం మూలాన, పూర్వపు రాష్ట్రబోర్డులు, పాతపంచాయతీలకన్నా నేటి గ్రామ పంచాయతీలు, పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తులు అనేకకార్యక్రమాల నిర్వహించవలసి వస్తున్నదని ఆబిల్లు వివరిస్తున్నది. పంచాయతీరాజ్యం పటిష్టంగా పని చేసేందుకుగాను వాటి ఆర్థికస్తోమతలకు విస్తృతపర్చాలి. అనితమ అవసరాలను తీర్చుకొనుటకు స్థానిక మరియు భూమిశిస్తుపై వచ్చే పన్నుతో రాబడి చాలదు. కావున శిస్తు రేటును పెంచాలని బిల్లులో పేర్కొనినది.

లండన్‌లోని ఇండియా ఆఫీసు లైబ్రరీ

సంప్రదింపులు ఇంకా కొన్నేళ్లు సాగవచ్చు

న్యూఢిల్లీ, మార్చి 22

ఇండియా పాకిస్తాన్‌లకు లండన్‌లోని ఇండియా ఆఫీస్ లైబ్రరీని మార్చడానికి సంప్రదింపులు సంతృప్తికరంగా సాగుతున్నాయని ఈవ్యవహారం తేల్చబడేవరకు కొన్ని నెలలు పట్టగలదని నేడు లోకసభలో శాస్త్రీయ పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీహుమాయూన్ కబీర్ తెలిపారు.

రూ. 289150 0 మేరకు వీరి శాఖ పద్దుల లోకసభ నేడు ఆమోదించింది.

25గురు పి. డబ్ల్యు. డి. కార్మికుల మృతి

సిమ్లా, మార్చి 22

ఒకరోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా గల రాతిని ప్రేల్చడంలో ప్రమాదం సంభవించి 25మంది పి. డబ్ల్యు. డి. కార్మికులు చనిపోయారని తలచబడుతున్నది.

శబ్ద వేగమునధిగమించు విమానం

హిందూస్తాన్ విమాననిర్మాణ కేంద్రంచే రూపొందించబడిన వైనము

బెంగ్లూర్, మార్చి 22

శబ్దవేగమునధిగమించు వేగముగల విమానాలనుత్పత్తిచేయునట్టి 5దేశాలతో భారతదేశముకూడ త్వరలో కలియనున్నట్లు నేడిచట ప్రకటించబడింది.

ఫ్యాక్టరీలోనేనమూనా సిద్ధంచేయబడి రూపొందించబడినట్టి మొట్టమొదటి హిందూస్తాన్ ఫైటర్-24 యువుడు సిద్ధముగానున్నదని, దాని ప్రాథమికపరిశీలనలు జరుగుచున్నవని యింతవరకు సాధించినఅభివృద్ధి ఆశాజనకంగా వుందని, భవిష్యత్తులో యింకా అభివృద్ధిచెందేఅవకాశాలున్నవని హిందూస్తాన్ విమాన నిర్మాణ ఫ్యాక్టరి అధికారి ఒకరు విలేఖరులతో చెప్పారు. ఆశియాలో యిట్టి ప్రయత్నం యిదే ఓం ప్రథమం. ప్రస్తుతము యిట్టివిమానాలను అమెరికా, రష్యా, ఫ్రాన్స్, స్వీడన్, ఇంగ్లాండు దేశాలు మాత్రమే రూపొందించినవి.

ఈవిమానం రెండుయంత్రాలను కలిగియుంటుంది. హెచ్. ఎఫ్. 24 విమానచోదకునకు అత్యధిక రక్షణ యుండునట్లుగా అధునాతన పద్ధతులలో తయారుచేయబడింది. ఏదైనా విపత్తు సంభవించినచో, చోదకుడు సురక్షితంగా 40, 50 వేల అడుగుల ఎత్తునుండికూడ క్రిందికి దిగుటకు యేర్పాట్లు కలవు". అని ఆ అధికారి తెలిపాను.

సమాచార పౌర సంబంధాల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు.

సమాచార, పౌర సంబంధాల శాఖలో రెండు ఆర్టిస్టుల పదవులకు భారత జాతీయులనుంచి 10-4-1961వ. తేదీ సాయంత్రం 5-30 లోగా దరఖాస్తులు కోరబడుతున్నాయి.

(1) యోగ్యతలు:-

(ఎ) విద్యా యోగ్యతలు.

(1) రాష్ట్ర, సబార్డినేటు ఉద్యోగాలకు సాధారణ నిబంధనలలో నిర్ణయించిన కనీస విద్యా యోగ్యత కలిగి ఉండాలి. అధికం అనుభవం కలిగిన ఆర్టిస్టు విషయంలో యీ నిబంధన సడలించ బడుతుంది.

(2) తెలుగు తెలిసిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

(బి) సాంకేతిక యోగ్యతలు:-

(1) వెయిటింగ్ లేక డిజైనింగ్ లేక కమర్షియల్ ఆర్ట్ లేక అడ్వర్టయిజింగులో దేనిలోనైనా పరిగణింపబడిన చిత్ర కళా సంస్థ (ఉదాహరణకు, ప్రభుత్వ లలిత కళల కళాశాల, హైద్రాబాద్, కళలు-చేతివృత్తుల పాఠశాల, మద్రాసు, లేక జె. జె. ఆర్ట్స్ పాఠశాల వగైరాలు) నుంచి డిప్లొమా పొంది ఉండాలి.

(2) చిత్ర లేఖనం ప్రాక్టీసుగా, కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

(2) వయస్సు:

1-7-1961 నాటికి 30 ఏండ్లు మించకూడదు.

సూచన:- షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, ఏజన్సీ ప్రాంతపు ఆదిమవాసులకు 5 సంవత్సరాల వరకు వయః పరిమితి సడలించటం జరుగుతుంది.

(3) ప్రొబేషన్.

ఎన్నిక చేయబడిన అభ్యర్థి, వరుసగా డ్యూటీమీదవుండే మూడు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలపాటు ప్రొబేషన్‌మీద నియమింపబడుతారు.

(4) జీతం.

రు. 150-7½-210 10-300 మామూలు భత్యాలు అదనం.

(5) ప్రస్తుతానికి పదవి తాత్కాలికం.

(6) యోగ్యతా పత్రాలు, పనిని వెల్లడించే మచ్చు చిత్రాలు, వయస్సు రుజువుపరచే సర్టిఫికెట్‌లు దరఖాస్తుతో పొందుపరచి దిగువ సంతకం చేసిన వారికి 10-4-1961 వ. తేదీ (సాయంత్రం 5-30 గంటలకు) లోగా అందేటట్టు పంపాలి. పిలిస్తే ఇంటర్వ్యూకి స్వంత ఖర్చులతో హాజరు కావలసి ఉంటుంది. ఎన్నికైన అభ్యర్థి స్వంత ఖర్చులతోవచ్చి యీ శాఖలో చేరవలసి ఉంటుంది.

సూచన:- ఒకరికంటె ఎక్కువ భార్యలు ఉన్నవారుగానీ, ఒక భార్య వున్నవారిని వివాహం చేసుకున్న వారుగాని యీ ఉద్యోగాలకు అనర్హులు.

నరేంద్ర లూథర్, ఐ. ఎ. ఎస్;

డైరెక్టర్,

సమాచార, పౌర సంబంధాల శాఖ.

ఉత్తమచిత్రముగా పొగడబడుచున్న చిత్రం.

జెమినీ వారి

ఘుంఘుట్ (హిందీ)

కిక్కిరిసిన ప్రేక్షకులతో నడుచుచున్నది.

నిర్మాత, దర్శకుడు. రామానంద్ సాగర్. సంగీతం. రవి.

తా: వీనాలాయ్, ఆపాపరేశ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

బసంత్ (హైదరాబాద్) లో రోజు 10 గం॥ ల నుండి 12 గం॥ లు మరియు ఆటల సమయమున ఉత్తమ తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Bahar)

రేపే మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల!

చోళవల్లవ రాజ్యముల నడుమ తరతరాలుగా చెలరేగిన వైరాన్ని సరసంగా, సాహసంగా మంగళాంతముచేసిన ప్రణయగాథ.

నరసరాజు & కంపెనీ వారి

వీరసామ్రాజ్యం

మాటలు పాటలు: మల్లాది. దర్శకత్వం: యోగానంద్.

రంగారావు, జెమినిగణేశన్, వైజయంతిమాల, బి. సరోజాదేవి, కమలాలక్ష్మణి.

కమల్ — ప్యారడైజ్

3 ఆటలు: 2-30, 6-15, 9-30. నవయుగ.

రేపే బ్రహ్మాండమైన విడుదల

కనుల మిరిమిట్లుగొల్పు అత్యద్భుతసన్నివేశములతో నిండిన గాథాచిత్రము.

బసంత్ పిక్చర్స్ అండ్ హోమివాడియా సమర్పించు మహత్తర మహోజ్వలవర్ణ చిత్రం:

జబక్

(పూర్తి పంచరంగుల చిత్రం)